


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 277, పేజీలు - 08
శనివారం, ఫిబ్రవరి 22, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## జలద్రోహం చేసింది కేసీఆర్

### - కీలక విషయాలు బయటపెట్టిన రేవంత్ రెడ్డి

- జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శ
- తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందన్న సీఎం
- కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే పంచాయితీ ఉండకపోయేదన్న రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కృష్ణా జలాలు ఏపీ తరలించుకుపోతున్నా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణపై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఆనాడు వైఎస్ కు ఊడిగం చేసి కృష్ణా జలాలు సీమకు తరలించుకుపోయేందుకు సహకరించింది నువ్వు కాదా కేసీఆర్ అని ప్రశ్నించారు. నారాయణపేట "ప్రజా పాలన- ప్రగతి బాట" బహిరంగ సభలో ఆయన ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ కుమారుడు జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి ఆరు గంటల పాటు చర్చించి రాయలసీమ ఎత్తిపోతల ద్వారా నీళ్లు తరలించుకు పోతుంటే చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా, ఇది ద్రోహం కాదా అని రేవంత్ ప్రశ్నించారు. నువ్వు చేసిన పాపం ఇవాళ రాష్ట్రాన్ని వెంటాడుతుంది నిజం కాదా పదేళ్లలో సాగునీటి మంత్రులుగా ఉన్నది హరీష్, కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఈ పాపం మీది కాకపోతే ఇంకెవరిదని ప్రశ్నించారు. నీళ్లు రాయలసీమ తరలించుకుపోతే నిధులు కేసీఆర్ కుటుంబం తరలించుకుపోయిందని మండిపడ్డారు.

**పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదు.?**

2లో..

## హైదరాబాద్ తాజ్ బంజారా సీజ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తాజ్ బంజారా.. హైదరాబాద్‌లో ఉన్న టాప్ ఫైవ్ స్టార్ హోటళ్లల్లో ఇదీ ఒకటి. సెలెబ్రిటీలకు కేరాఫ్ అడ్రస్‌గా చెబుతుంటారు దీన్ని. టాలీవుడ్ సెలెబ్రిటీలకు టాప్ ఛాయిస్ ఇదే. బంజారాహిల్స్‌లో ఉండే ఈ లగ్జూరియస్ ఫైవ్ స్టార్ హోటల్‌కు తాళం పడింది. ఆ హోటల్ యాజమాన్యానికి బిగ్ షాక్ ఇచ్చారు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. హోటల్ మొత్తాన్నీ సీజ్ చేసిపడేశారు.

2లో..

## నుమాయిష్‌లో పోకిరీల తాట తీసిన షీటీమ్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్-2025) సమయంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోకిరీల ఆటకట్టించారు పోలీసులు. మొత్తం 247 మంది ఆకతాయిలను 'షీ టీమ్స్' అదుపులోకి తీసుకున్నాయని మహిళల భద్రత డీసీపీ వెల్లడించారు. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 17 వరకు 45 రోజుల పాటు కొనసాగిన ఎగ్జిబిషన్‌లో పలు కేసులు నమోదయ్యాయి. మొత్తంగా 37 కేసుల్లో చట్టపరమైన చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు.

2లో..

## 24 గంటలైనా కాలేదు.. అప్పుడే విమర్శలా?

### - అతిశీ కామెంట్లపై ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఫైర్




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ కొత్త సీఎం రేఖా గుప్తా అధికారంలోకి వచ్చి కొన్ని గంటలు కూడా కాకముందే.. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆప్ ఎమ్మెల్యే అయిన అతిశీ బీజేపీ ఎన్నికల వాగ్దాలనాలను నెరవేర్చలేదంటూ విమర్శలు చేశారు. దీనిపై తాజాగా సీఎం రేఖా గుప్తా స్పందించారు. 24 గంటలు కూడా గడవకముందే ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తారంటూ ప్రశ్నించారు. అంతేకాకుండా కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆమ్ ఆద్మీ పార్టీ 13 సంవత్సరాలు పాలించి ఢిల్లీకి ఏం చేశారో చెప్పాలని అడిగారు. మొదటి రోజే తాను క్యాబినెట్ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు.

2లో..

## కూటమిలో కొత్త టెన్షన్

### - చంద్రబాబు అలర్ట్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలలు పూర్తయింది. ఈ సమయంలో ప్రభుత్వ పాలన పైన ప్రజల మూడ్ ఏంటనేది కీలకంగా మారుతోంది. గ్రాడ్యుయేట్ల నాడి కూటమి పైన ఎలా ఉందో తెలిసిపోనుంది. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కూటమి సిద్దమైంది. అయితే, క్షేత్ర స్థాయిలో మారుతున్న లెక్కలు కూటమి నేతల్లో టెన్షన్ పెంచుతున్నా యి. దీంతో సీఎం చంద్రబాబు అలర్ట్ అయ్యారు. మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ ఎన్నికల్లో రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి.

**- కూటమికి ప్రతిష్ఠాత్మకం**

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్లు, ఒక ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో రెండు గ్రాడ్యుయేట్ల సీట్ల గెలుపు కూటమికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఉభయగోదావరి, కృష్ణా - గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్దులకు పీడీఎఫ్ గట్టి ఫైట్ ఇస్తోంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానం లో మాత్రం యూనియన్స్ మధ్య పోటీ నెలకొంది. పట్టభద్రుల నియోజకవర్గాల్లో ముందుగానే అభ్యర్దులను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిస్థితుల పైన కూటమి పార్టీల కేడర్ ను అలర్ట్ చేస్తున్నారు.

**- చంద్రబాబు అలర్ట్**

భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలకు ఎన్నికల్లో

2లో..

## అప్పుడు చెప్పిందేంటి.? ఇప్పుడు చేస్తున్నదేంటి..?

### - ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్
### - కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లేఅవుట్ క్రమబద్దీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్లు దండుకునేందుకు భారీ స్కెచ్ వేశారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్దీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు

2లో..

## మిర్చి క్వింటాకు రూ. 11,600 మించి వచ్చేలా చర్యలు

### - కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రకటన



**అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. రైతులను ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనే డిస్కషన్స్ జరుగుతున్నట్టు వెల్లడించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. మిర్చి రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు చర్చించారు. ఢిల్లీలో జరిగిన కీలక సమావేశంలో మిర్చి రైతులను ఆదుకునేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద ఎంత వరకు సాయం చేయొచ్చు అనే అంశాన్ని చర్చించారు. ఇలా ఆదుకుంటూనే ఎగుమతులు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా

2లో..

## మీ ఇంట్లో ఐనా ఓకే

### - రేవంత్ సవాల్‌పై హరీశ్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 14 నెలల పాలనపై చర్చకు సిద్ధమని సీఎం సవాలును స్వీకరిస్తున్నట్లు హరీశ్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి చెప్పిన చోటుకు, చెప్పిన సమయానికి వస్తానన్నారు. కొడంగల్ అయినా రేవంత్ రెడ్డి ఇంట్లో అయినా చర్చకు సిద్ధమన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతోపాటు అన్ని అంశాలపైనా చర్చ చేద్దామంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు ప్రతి సవాల్ విసిరారు. నిందలు వేయడం మాని నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని రేవంత్ సర్కారుకు సూచించారు. అబద్దాల కోసం కాకుండా పది మందికి ఉపయోగపడేలా పాలన అందించడానికి ప్రయత్నించాలని హితవు పలికారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అలవాటైన పైశాచిక భాషలో పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్దాలు మాట్లాడారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకుపోతుంటే ఆపడం చేతకాక తమపై విమర్శలు

2లో..

## హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్

### - రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరణ ఇచ్చారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలతో నమోదైన కేసులపై హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డిని అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో కేటీఆర్‌పై బంజారాహిల్స్‌లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రేవంత్ రూ. 2500 కోట్లు తీసుకున్నారని

2లో..

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

### - మొదటి విడతగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్ల పథకం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బంగళి దేవమ్మ- నర్సింగ్ దంపతులకు మంజూరు చేసిన ఇందిర్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2లో..

## తెలంగాణ మహిళలకు శుభవార్త

- ఏడాదికి 2 నాణ్యమైన ఖరీదైన చీరలు
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని
- మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లాలో పర్యటిస్తోన్న సీఎం రేవంత్ రెడ్డి.. అప్పకపల్లిలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి మహిళలకు శుభవార్త వినిపించారు. గత ప్రభుత్వం మహిళా సంఘాల్ని పట్టించుకోలేదని ఇందిరమ్మ ప్రభుత్వం

2లో..

## తెలంగాణలోని ఐపీఎస్‌లకు కేంద్రం షాక్

### - 24 గంటల్లో ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొనసాగుతున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులకు కేంద్ర హోంశాఖ షాకిచ్చింది. తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారులు అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిలను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన ఈ ముగ్గురు అధికారులు వెంటనే ఏపీలో రిపోర్టు చేయాలని కేంద్ర

2లో..

# జలద్రోహం చేసింది కేసీఆర్

పేదవాడి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈనాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నామని పదేళ్లుగా పాలమూరు జిల్లా ఎందుకు నీళ్లు రాలేదు పాలమూరులో ఎందుకు పాడి పంటలు కనిపించలేదని ప్రశ్నించారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను కెసిఆర్ ఎందుకు పూర్తి చేయలేదన్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పడావుపెట్టి కేసీఆర్ పాలమూరు జిల్లాను ఎడారిగా మార్చారు, మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టుకు అనుమతి తెస్తే నా పై కోపంతో దాన్ని పడావు పెట్టారన్నారు. పాలమూరు వలసలు ఆపేందుకు ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నమేం ప్రయత్నిస్తుంటే మమ్మల్ని అడ్డుకుంటున్నారని విమర్శించారు.

### గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. హాఫా.?

బీజేపీ, బీఆర్ఎస్ కు నేను సూటిగా సవాల్ విసురుతున్నా పన్నెండేళ్ల మోదీ పాలనపై, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై, పన్నెండు నెలల మా పాలనపై చర్చకు మేం సిద్ధమని సవాల్ చేశారు. బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎవరొస్తారో రండి, బీఆరెస్ నుంచి కేసీఆర్ వస్తారో కొడుకును, అల్లుడిని పంపిస్తారో రండి ప్లేస్, డేట్ చెప్పండి చర్చకు నేను సిద్ధమన్నారు. గట్టిగా కొడతానని కేసీఆర్ అంటున్నారు అదేమైనా ఫుల్లా హాఫా అని ప్రశ్నించారు. కేసీఆర్ నువ్వు గట్టిగా కొట్టాలంటే నీ కొడుకును, నీ బిడ్డను, నీ అల్లుడిని కొట్టుకో కాంగ్రెస్ ను కొడతామంటే మా కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

### ఇవిగో మేం చేసిన పనులు

పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానంటే నిన్ను ఎవరైనా వద్దన్నారా, పన్నెండు నెలల్లో మేం ఏమీ చేయలేదని మాట్లాడుతున్నారన్నారు. మేం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువకులకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం మహిళలకు అమ్మ ఆదర్శ పాఠశాలలు అప్పగించి వారిని ప్రోత్సహిస్తున్నాం, ఆర్టీసీలో మహిళకు 600 బస్సులను అప్పగించి వారిని ఓనర్లను చేశామన్నారు. రూ.5వేల కోట్లతో కొడంగల్, వెయ్యి కోట్లతో నారాయణపేట అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని ఏడాదికి 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ కు సూటిగా సవాల్ విసురుతున్నా ఏ ఊర్లో మేం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామో ఆ ఊర్లో మేం పోటీ చేస్తాం ఏ ఊర్లో మీరు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో అక్కడే మీరు పోటీచేయాలన్నారు.

### తండ్రి, కొడుకు, అల్లుడు, బిడ్డ కాకుల్లా పొడుస్తున్నారు

దేశంలో ఎక్కడాలేని విధంగా బీసీ కులగణన నిర్వహించామని ముప్పై ఏళ్లుగా పరిష్కారం కానీ ఎస్సీ ఉపకులాల సమస్యకు పరిష్కారం చూపామన్నారు. ఇవన్నీ కేసీఆర్ కళ్లకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. నల్లడబ్బు పేదల ఖాతాలో వేస్తామన్న మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెండింతలు చేస్తానని వారిని మోసం చేశారని 2022 లోగా ప్రతీ పేదవాడికి ఇళ్లు ఇస్తామన్నారు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తప్ప తెలంగాణలో ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారు.? రాష్ట్రంలో ప్రభుత్వం ఏం చేసినా తండ్రి, కొడుకు, అల్లుడు, బిడ్డ కాకుల్లా పొడుస్తున్నారని మండిపడ్డారు. వీళ్లకు సరైన జవాబు చెప్పే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదేనన్నారు.

### కుట్రలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలి

పాలమూరు పచ్చగా కనబడితే వాళ్ల కండ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే వాళ్లు కండల్లో నిప్పులు పోసుకుంటున్నారు వాళ్ళ కడుపులు మండుతున్నాయ్ మీరు బాధపడొద్దు కన్నీరు పెట్టుకోవద్దు ప్రభుత్వం నుంచి నిధులు ఇచ్చి పాలమూరును అభివృద్ధి చేసుకుందామన్నారు. కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని బయలుదేరి మనపై కుట్రలు చేస్తున్నారని వారికి మీరు సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# సిక్కోలు వైసీపీలో గ్రూపుల గోల

**శ్రీకాకుళం :** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో గ్రూపుల గోల చల్లారడం లేదు. ఎన్నికలకు ముందు కూడా పార్టీలో గ్రూపు పాలిటిక్స్‌కు చెక్ పెట్టకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు క్యాడర్, లీడర్లు. వైసీపీ ముఖ్యనేతల దగ్గరే తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారట. ఇప్పుడైనా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చాలని లేకపోతే మరోసారి నష్టపోవాల్సి వస్తుందని పార్టీ పెద్దలకు తెగేసి చెప్తున్నారట క్యాడర్.అయితే ఇప్పటికే వైసీపీ అధిష్టానం కొంత నష్టనివారణ చర్యలు మొదలుపెట్టింది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం, టెక్కలి ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను తప్పించింది.

తమ్మినేనికి పార్లమెంటరీ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్‌కు టెక్కలి నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చింది అధిష్టానం.ఇక మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇంచార్జులను మార్చాలని పట్టుబడుతున్నారట క్యాడర్. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గొర్లే కిరణ్ కుమార్, రాజాం ఇంచార్జ్‌గా ఉన్న డాక్టర్ తలే రాజేష్, పాతపట్నం ఇంచార్జ్ రెడ్డి శాంతి, ఇచ్ఛాపురం ఇంచార్జ్ పిరియా విజయలను మార్చాలని పట్టుబడుతున్నారట వైసీపీ కార్యకర్తలు, లీడర్లు. ఎలక్షన్ తర్వాత రాజాం నియోజకవర్గ పరిస్థితి మరింత దయనీయంగా తయారైందంట. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన డాక్టర్ తలేరాజేశ్ ఇప్పుడు పేరుకే ఇంచార్జ్‌గా ఉన్నారట.పార్టీ కార్యక్రమాలకు కూడా హాజరు కావడం లేదట. అయితే రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంచార్జ్‌గా ఉండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారట. క్యాడర్ కూడా జోగులుకే జై కొడుతున్నారట. ఇక ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గ్రూప్ పాలిటిక్స్ ఇబ్బందికరంగా మారాయట.ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పీ ఛైర్మన్ పిరియా విజయసాయిరాజ్ వేర్వేరు వర్గాలను మెయింటెన్ చేస్తున్నారు.

దాంతో ఇచ్ఛాపురంలో కొత్త వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నారట స్థానిక నేతలు. ఇచ్ఛాపురంలో గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలంటే ఇంచార్జ్‌ను మార్చి కొత్త వ్యక్తిని నియమించాలంటున్నారట ద్వితీయ శ్రేణి నేతలు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రూపుల గోలతో నిత్యం రచ్చకెక్కిన ఎచ్చెర్ల పాతపట్నం నియోజకవర్గాలు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు, నాటి ఎమ్మెల్యేలు తీరు నచ్చక సొంత పార్టీ నేతలు వైసీపీని వీడిపెట్టి వెళ్లారు. గొర్లే కిరణ్‌ మార్పులని ఎచ్చెర్లలోని ఆయన వ్యతిరేక గ్రూప్ డిమాండ్ చేస్తోందట.ఇక పాతపట్నంలో నాన్ లోకల్ అయిన రెడ్డి శాంతిని తప్పించి స్థానిక నేతలకు నియోజకవర్గ బాధ్యతలు కట్టబెట్టాలంటున్నారు క్యాడర్. ఘోర ఓటమి పాలైనా నేతల గ్రూపు గోల మాత్రం చల్లారడం పోవడంతో కార్యకర్తలు విసిగిపోతున్నారట. అధిష్టానం దిద్దుబాటు చర్యలకు దిగుతుందో లేదోనని నిట్టూర్పుతో ఎదురు చూస్తున్నారట. సిక్కోలు నేతలను వైసీపీ అధినేత ఎంతవరకు సెట్ చేస్తారో చూడాలి మరి.

## లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పనిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలాకాలం డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ యాక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉండట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు ఉండటంతో అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు.

ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుడు పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలు పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఈ డబ్బును కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్నప్పటికీ విషయం బయటికి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్ తాజ్ బంజారా సీజ్

పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు సంవత్సరాలుగా తాజ్ బంజారా హొటల్ యాజమాన్యం పన్నులు చెల్లించకపోవడమే దీనికి కారణం. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ హొటల్ యాజమాన్యం చెల్లించాల్సిన పన్నుల బకాయిలు 1.4 కోట్ల రూపాయలుగా తేలింది. ఎప్పటికప్పుడు చెల్లింపులను ఎగవేస్తూ వచ్చిందనేది ప్రధాన ఆరోపణ. సకాలంలో పన్నులు చెల్లించాలంటూ జీహెచ్ఎంసీ అధికారులు పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోలేదని చెబుతున్నారు. ఈ రెండు సంవత్సకాల కాలంలో హొటల్ యాజమాన్యం 1.4 కోట్ల రూపాయల మేర పన్నులు బకాయిలు పెట్టిందని తెలుస్తోంది. ఏడాదిన్నర కిందటే దీన్ని డీఫాల్టర్‌ల జాబితాలోనూ చేర్చారు. ఆ తరువాత కూడా నోటీసులు పంపించనప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల తాజాగా కొరడా ఝుళిపించారు. తాళం వేశారు. దీన్ని సీజ్ చేశారు. దాదాపుగా రెండేళ్ల నుంచీ తాజ్ బంజారా హొటల్ యాజమాన్యం పన్నులను చెల్లించాల్సి ఉందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. వాటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చామని, అయినప్పటికీ- వాటిని పట్టించుకోలేదని అంటున్నారు. ఫలితంగా సీజ్ చేయక తప్పలేదని తేల్చి చెప్పారు. మొత్తం 9,800 కోట్ల రూపాయల మేర పన్నుల బకాయిలు జీహెచ్ఎంసీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తోంది. హైదరాబాద్‌లో 19.58 లక్షల మంది పన్ను చెల్లింపుదారులలో 13 లక్షల మంది మాత్రమే తమ ఆస్తి పన్నులను చెల్లిస్తోన్నారని అధికారులు వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో 1,900 కోట్ల రూపాయల మేర పన్నులు వసూలు అయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,000 కోట్ల రూపాయల మేర పన్నులను రాబట్టుకోవాల్సి ఉందని జీహెచ్ఎంసీ అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుననారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు 1,450 కోట్లు మాత్రమే వసూళ్లయ్యాయని అంటున్నారు. తాజ్ బంజారా వంటి హై ప్రొఫైల్ డిఫాల్టర్లను లక్ష్యంగా చేసుకుని పన్ను వసూలు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

# నుమాయిష్‌లో పోకిరీల తాట తీసిన షీటీమ్స్

వీరిలో ఇద్దరు నిందితులకు 2 రోజుల జైలు శిక్ష, 33 మందికి రూ.1,050 చొప్పున జరిమానా విధించినట్లు డీసీపీ పేర్కొన్నారు. మరో 190 మంది నిందితులను హెచ్చరికతో వదిలిపెట్టామని ఆయన చెప్పారు. ప్రస్తుతం మరో 20 కేసులు విచారణ దశ ఉన్నాయని అన్నారు. పట్టుబడ్డ 247 మందిలో 24 మంది మైనర్లు ఉన్నారని, మిగతా 223 మంది మేజర్లని ఈ మేరకు పోలీసు శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. మఫ్టీలో షీ టీమ్స్‌ను అందుబాటులో ఉంచి ఆకతాయిలను ఆటకట్టించారు. ఎగ్జిబిషన్ సందర్శనకు వేలల్లో వస్తున్న జనాల్లో కలిసిపోతూ మహిళలు, యువతులను వేధింపులకు గురిచేసే పోకిరీలను గుర్తించేందుకు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి ఆధారంగా వెకిలి చేష్టలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుని కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి మొదటి వారంలో బోరబండకు చెందిన ఇద్దరు విద్యార్థులు నుమాయిష్‌లో రెచ్చిపోయారు. మహిళలను తాకేందుకు ప్రయత్నిస్తూ, వెకిలి చేష్టలకు పాల్పడుతూ హల్‌చల్ చేశారు. వారిని షీటీమ్స్ అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. గతంతో పోల్చితే ఈసారి ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితులను పెద్ద సంఖ్యలో గుర్తించారు. టెక్నాలజీ సాయంతో వెకలి వేషాలు వేస్తోన్నవారిని గుర్తించి వారి ఆగడాలకు షీటీమ్స్ చెక్ పెట్టాయి. కాగా, మహిళలపై వేధింపులను నివారించడానికి హైదరాబాద్ షీ టీమ్స్ బహిరంగ ప్రదేశాలలో నిరంతం పర్యవేక్షిస్తూనే ఉన్నాయి. పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సంఘటనల గురించి 100 సేవలు, సోషల్ మీడియా ద్వారా లేదా సమీపంలోని షీ టీమ్స్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# 24 గంటలైనా కాలేదు..
# అప్పుడే విమర్శలా?

ఢిల్లీలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కారు ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ ఎమ్మెల్యే అతిశీ విమర్శించారు. ఢిల్లీ మహిళలను కాషాయ దళం మోసం చేస్తుందని మొదటి రోజే కేబినెట్ సమావేశంలోనే మహిళలకు రూ.2500 ఇచ్చే పథకాన్ని ఆమోదిస్తామని బీజేపీ చెప్పినట్లు గుర్తు చేశారు. ఎన్నికల ముందు చెప్పిన ఈ మాటను ప్రస్తుత సీఎం మర్చిపోయినట్లున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దీనిపై తాజాగా ముఖ్యమంత్రి రేఖా గుప్తా స్పందించారు.తాను అధికార బాధ్యతలు చేపట్టి 24 గంటలు కూడా కాలేదని ఇప్పుడే అలాంటి విమర్శలు ఎలా చేయగల్గుతారంటూ ప్రశ్నించారు. మాజీ సీఎం అతిశీ పేరు చెప్పకుండానే ఆమ్ ఆద్మీ పార్టీకి తమను విమర్శించే హక్కు లేదన్నారు. తొలి రోజే కాబినెట్ సమావేశం పెట్టి ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దాంతో పేద ప్రజలకు 10 లక్షల రూపాయల మేర వైద్య సహాయం అందబోతుందన్నారు. అంతేకాకుండా ఆప్ ఈ పథకాన్ని అమలు చేయలేదని గుర్తు సీఎం రేఖా గుప్తా గుర్తు చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో బీజేపీ ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తుందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన మార్చి 8వ తేదీ నాటికి అర్హులైన మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని ఒక్క రోజు కూడా వృథా చేయకుండా పాలన అందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఆప్ తమ పార్టీ గురించి పట్టించుకుంటే చాలని బీజేపీపై విమర్శలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎంతో మంది నేతలు ఆమ్ ఆద్మీ పార్టీని వీడాలనుకుంటున్నారని కాగ్ రిపోర్టును అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయట పడతాయని తీవ్ర ఆందోళన చెందుతున్నారని ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే ప్రవేశ పెడతామని ఇప్పటికే బీజేపీ ప్రకటించింది.

# కూటమిలో కొత్త టెన్షన్

గెలుపు సవాల్ గా మారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగ కల్పన.. డీఎస్సీ నిర్వహణ అమలు పైన ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చింది. అదే సమయంలో క్షేత్ర స్థాయిలో కూటమి పార్టీల మధ్య సమన్వయం లోనూ లోపం కనిపిస్తోంది. 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేసిన గోదావరి - క్రిష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోనే ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు తున్నాయి. గుంటూరు-కృష్ణాజిల్లాల పరిధిలో నాయకుల సమన్వయం కొరవడడినట్లు నివేదిక లు చంద్రబాబుకు అందినట్లు సమాచారం. దీంతో, మూడు పార్టీల నేతలతో చంద్రబాబు పలు మార్లు టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి మార్గనిర్దేశం చేసారు.

### - మంత్రులకు సవాల్

క్రిష్ణా - గుంటూరు నియోకవర్గం నుంచి పోటీలో ఉన్న టీడీపీ అభ్యర్ధికి కొందరు కూటమి నేతల నుంచే సహకారం లేదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో వైసీపీ పోటీలో లేదు. కానీ, పీడీ ఎఫ్ అభ్యర్దులు గట్టి పోటీ ఇస్తు న్నారు. ఇక, గోదావరి జిల్లాల్లోనూ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఇక్కడ టీడీపీ అభ్యర్దిగా పేరాబత్తు ల రాజశేఖర్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. పేరాబత్తులకు మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు తో పాటుగా ఇతరులు గెలుపు కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రతి ఎన్నికా పరీక్షవంటిదేనని మూడు పార్టీల అభ్యర్థులు కలిసి కట్టుగా పనిచేయాలని నిర్దేశించారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల మంత్రులకు గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. దీంతో ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్

కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు, ఎన్నికల ప్రచారంలో బాణాసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు కేటీర్. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన తెలిపారు. అయితే, తాను సీఎం రేవంత్ రెడ్డిని దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని, తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఫొటో దిగారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో 72,045 ఇళ్లను మంజూరు చేసింది. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశలవారీగా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుంది. మొదటి దశలో పునాదులు తీసి బేస్ మెంట్ నిర్మిస్తే లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందజేస్తుంది. బేస్ మెంట్ దశలో రూ.లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1. 25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది.

# అప్పుడు చెప్పిందేంటి.? ఇప్పుడు చేస్తున్నదేంటి..?

దండుకోవాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డితో పాటు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్స్‌ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచుతామంటూ బండి సంజయ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక నేతలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిండా ముంచిందని బండి సంజయ్ మండిపడ్డారు. ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదని బండి సంజయ్ ఆరోపించారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పడుతున్న బాధలు వర్ణణాతీతమన్నారు. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేన్ ఇచ్చి వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా భర్తీ చేయలేదని దుయ్యబట్టారు. నియామకాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోందని, కానీ ఏకంగా 55 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఈ పోస్టులన్నీ గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఫలితమేనని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ మాట కూడా తప్పారని బండి సంజయ్ నిప్పులు చెరిగారు. 14 నెలల పాలనలో ఒక్కో నిరుద్యోగికి 56 వేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లి%శీ%చకపోవడంతో 7,500 కోట్ల బకాయిలు పేరుకు పోయాయన్నారు. దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. 15 శాతం కమీషన్ ఇస్తేనే ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్లులు చెల్లిస్తామని కొందరు మంత్రులు చెబుతున్నాని ఇంతకంటే దుర్మార్గం ఇంకేమైనా ఉందా అంటూ సంచనల వ్యాఖ్యలు చేశారు. "ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు చెప్పిందేమిటి.? చేస్తున్నదేమిటి..? 'ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేస్తాం. పైసలు తీసుకోం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేస్తాం బీఆర్ఎస్ చేస్తానంటే చేయించుకోకండి.' అని మీరు చెప్పింది నిజం కాదా? ఆనాడు రేవంత్ రెడ్డి ఏమన్నడు, బీఆర్ఎస్ పోయింది, ఎల్ ఆర్ఎస్ వచ్చింది. రేపు ఎంఆర్ఎస్ (మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం) ను కూడా కేసీఆర్ తెస్తడని అనలేదా? మరి మీరు చేస్తుందేమిటి? ఎల్ఆర్ఎస్‌తో పైసలు దండుకోవాలనుకుంటున్నారా? ఆ పైసలు చాలవని రేపు మనిషి పుట్టినా, చచ్చినా కూడా పైసలు కట్టాలని డీఆర్ఎస్ (డెత్ రెగ్యులరైజేషన్ స్కీం) బీఆర్ఎస్ (బర్త్ రెగ్యులరైజేషన్ స్కీం) తెస్తారా ఏంది? తెచ్చినా తెస్తారు." అంటూ తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు బండి సంజయ్ కుమార్.

# తెలంగాణ మహిళలకు శుభవార్త

మాత్రం మహిళా సంఘాల్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో మామూలు చీరలు ఇచ్చేవారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఖరీదైన చీరలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు అంబానీ, అదానీలు పోటీపడే సోలార్ ప్రాజెక్టుల్లో మహిళలను ప్రోత్సహిస్తామని చెప్పుకొచ్చారు. మహిళలు వ్యాపారంలో వేగంగా ఎదిగేలా వారిని ప్రోత్సహిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. దేశంలోనే తొలిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఈ క్రమంలోనే 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని తెలిపారు. ఇదే క్రమంలో వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు ఖరీదైన చీరలు కానుకగా ఇవ్వనున్నామని రేవంత్ రెడ్డి కీలక ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని తెలిపారు. రూరల్, అర్బన్ అనే తేడా లేదని తెలంగాణలో మహిళలంతా ఒక్కటేనని అవసరమైతే కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుందామన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు ఎంపీ డీకే అరుణ సహకరించాలని కోరుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నిధులు తాము ఇస్తామని నిర్వహణ మీరు చేయండని కోరారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడులను కూడా అలాగే నిర్వహించుకోవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మిర్చి క్వింటాకు రూ. 11,600
# మించి వచ్చేలా చర్యలు

మాట్లాడినట్టు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ప్రస్తుతం అన్ని పెట్టుబడులు కలుపుకొని మిర్చి రైతుకు క్వింటాకు రూ.11,600 ఖర్చు అవుతున్నట్టు రాష్ట్రం తెలిపింది. అంతుకు మించి వచ్చేందుకు సాయం చేసేందుకు కేంద్రం రెడీగా ఉందని రామ్ తెలిపారు. అంతర్జాతీయంగా ఉన్న సమస్యలను అధిగమించి మిర్చి ఎగుమతులు ఎలా పెంచుకోవాలి, ఐకార్ ద్వారా రైతులను ఎలా ఆదుకోవాలి అనే అంశాలపై ఈ సమావేశంలో ఎక్కువ దృష్టి పెట్టారు. ప్రస్తుతం మార్కెట్ ధరకు, రైతుల ఖర్చులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎగుమతిదారులతో కూడా సమావేశమై వారి నుంచి కూడా సూచనలు తీసుకోవాలని తేల్చారు. సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొచ్చిన వెంటనే కేంద్రమంత్రి సమావేశమై మిర్చి రైతులపై చర్చించినట్టు కేంద్రమంత్రులు తెలిపారు.?

# మీ ఇంట్లో ఐనా ఓకే

చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. పాలమూరును ఎడారిగా మార్చిన తెలుగుదేశం, కాంగ్రెస్‌లతో అంటకాగి తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు విమర్శించారు. 14 నెలల్లో ఒక్క చెక్ డ్యాం కూడా కట్టని వారు కేసీఆర్ గురించి మాట్లాడతారా? అని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి కాంగ్రెస్ పాలనలో వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు మరోవైపు తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల గురించి హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డికి నిజాలు ఇష్టం లేకపోయినా అవి ఆయనను వెంటాడుతూనే ఉన్నాయి. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ ఆనవాళ్లు రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించిన సంఘటన ఇది అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోస్టు చేసిన ఓ వీడియోను ట్వీట్ చేశారు. ఓ గిరిజన తండా నుంచి తొలిసారి ఎంబీబీఎస్ సీట్ సాధించి డాక్టర్ కాబోతున్న సత్యజ్యోతి విజయం ఎలా సాధ్యమైంది? కేసీఆర్ గారు 250 గురుకులాలను 1020కి పెంచడం వల్ల, మెడికల్ కాలేజీలను 5 నుంచి 33కి పెంచడం వల్ల, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసినందువల్ల, కేసీఆర్ వజ్ర సంకల్పం వల్లే సత్యజ్యోతిలాంటి ఎందరో బడుగువర్గాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. కేసీఆర్ ఆనవాలు చెరిపేస్తే చెరిగిపోయేది కాదు రేవంత్ రెడ్డీ.. అది తెలంగాణ ముఖచిత్రంపై ఆయన చేసిన చెరగని సంతకం! అని హరీశ్ రావు పేర్కొన్నారు.

### - రేవంత్ విసిరిన సవాల్ ఏంటి?

ప్రజాపాలన సరిగాలేదని బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 12 ఏళ్ల నుంచి మోడీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చర్చకు వస్తే పాలనపై ముఖ్యమంత్రిగా తాను సిద్ధమని రేవంత్ సవాల్ విసిరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, కేంద్రంలోని 12 బీజేపీ పాలనపై చర్చిద్దామని అన్నారు. చర్చలో ఓడిపోతే ముక్కు నేలకు రాస్తానని అన్నారు.

# తెలంగాణలోని ఐపీఎస్‌లకు కేంద్రం షాక్

హోంశాఖ ఆదేశించింది. అంతేగాక, 24 గంటల్లోనే ఏపీలో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. కాగా, రాష్ట్ర విభజన సందర్భంగా ఈ అధికారులను ఏపీకి కేటాయించారు. అయితే, ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన వారు తెలంగాణలోనే కొనసాగుతున్నారు. ప్రస్తుతం డీజీ ర్యాంకులో కొనసాగుతున్న అంజనీకుమార్ రోడ్ సేఫ్టీ డీజీగా ఉన్నారు. డీజీ ర్యాంకులో ఉన్న మరో ఐపీఎస్ అధికారి అభిలాష బిస్త్, పోలీస్ ట్రైనింగ్ డీజీగా ఉన్నారు. ఎస్పీ ర్యాంకులో కొనసాగుతున్న అభిషేక్ మహంతి, ప్రస్తుతానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిలను వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ సర్కారును ఆదేశించిన కేంద్ర హోంశాఖ వెంటనే ఏపీ క్యాడర్‌లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. గతంలో కూడా పలువురు ఐఏఎస్ అధికారులు తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

## ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది.ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది.ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది.ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి.నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది.ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి.ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు.


అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది. కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు.అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కీ. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు.

కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని అపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు.ఇక, పారిస్‌లో యూరప్ నాయకులు ఏది సాధించినా, ఉక్రెయిన్‌పై చర్చల్లో సీటు సాధించకపోతే.. అది యూరప్ సూసైడ్ చేసుకున్నట్లే అనుకోవాలి. ఇప్పుడు యూరప్ ముందున్న దారి? చివరి నిర్ణయం తీసుకోడమే. ముఖ్యంగా, భద్రతా పరంగా ఉక్రెయిన్ నుండి.. లేకపోతే.. యూరప్ నుండే దూరంగా ఉండాలని అమెరికా ప్లాన్ చేస్తే.. యూరప్ కచ్చితంగా తమ రక్షణ కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తమ సైన్యాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, అమెరికా అడ్డులేకపోతే? రష్యాను ఆపడం ఎవరి తరం కాదు. దానికి, యూరప్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

### భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న

# మౌలానా అబుల్ కలాం ఆజాద్

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.. అతను జమాలుద్దిన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు.ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి.విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు.1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్- హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బంధించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ




కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు.అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది.మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం

సృష్టిలో కవలలు ఒక అద్భుతం. జన్యుపరమైన అమరిక వల్ల ఈ విధంగా శిశువులు ఏకరూపంలో జన్మిస్తారని విజ్ఞానశాస్త్రం చెబుతున్నా ఇంత సారూప్యత కనిపించడం అద్భుతమే.. రూపంలోనే కాకుండా కొందరు లక్షణాల్లోనూ ఏకత్వం చూపిస్తారు. మరికొందరు కవలల్లో ఆలోచనలు భిన్నంగా ఉండటం ఎక్కువగా కనిపిస్తుంది. కవలలు జన్మించడం ఆ తల్లిదండ్రులకు మధురానుభూతి, శిశువులకు మరుపురాని అనుభూతి. బిడ్డలిద్దరినీ ఒకేలా తయారు చేసి అమ్మానాన్నలు సంబరపడిపోతుంటారు. వారికంటూ ఓ రోజు ఉండటం విశేషం. కవలల దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 22 న జరుపుకుంటారు .

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 125 మిలియన్ల 'మల్టీపుల్స్' (ఒకే కాన్పులో జన్మించిన ఒకరికన్నా ఎక్కువమంది) ఉన్నారు. ప్రపంచం లో మొట్టమొదట సారి కవలల దినోత్సవాన్ని పోలెండ్ వారు 1976లో నిర్వహించారు. కవలలందరికి ప్రపంచ కవలల దినోత్సవ శుభాకాంక్షలు.



# జామ పండు.. యాపిల్?.. ఏది ఎక్కువ ఆరోగ్యకరం.?

సంపూర్ణ ఆహారంలో భాగంగా మంచి ఆరోగ్యం కోసం పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలన్న సూచన పాతదే. ఇది వాస్తవం కూడా. అయితే కొన్ని రకాల పండ్ల వినియోగంపై కొందరిలో వేర్వేరు నమ్మకాలు ఉంటాయి. ముఖ్యంగా జామ పండ్లు, యాపిల్స్ విషయంలో విభిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో జామ పండ్లు, యాపిల్స్ లో ఏవి ఆరోగ్యకరం, ఎందుకు, ఎవరెవరికి ఏ పండ్లు అయితే మంచిదన్న దానిపై నిపుణుల సూచనలివీ..

### జామ, యాపిల్.. దేనిలో ఏ పోషకాలు ఉంటాయి.?

జామ పండ్లలో విటమిన్ సీ సమృద్ధిగా ఉంటుంది. మన శరీరానికి ఒక రోజులో అవసరమైన విటమిన్ సీ కంటే ఒక జామ పండులో రెండింతల విటమిన్ సీ ఉంటుంది. ఇది మనలో ఇమ్యూనిటీని పెంచేందుకు, చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది.అదే యాపిల్ లో విటమిన్ సీ మోతా తక్కువే. మనకు ఒక రోజులో అవసరమయ్యే విటమిన్ సీ లో ఒక యాపిల్ నుంచి కేవలం 14 శాతం మాత్రమే అందుతుందని నిపుణులు చెబుతున్నారు.యాపిల్స్ లో ఫైబర్ ఎక్కువ. ఒక పండులో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ముఖ్యంగా పెక్టిన్ గా పిలిచే ఉపయోగకరమైన ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతుంది.ఒక జామ పండులో 3 గ్రాముల ఫైబర్ మాత్రమే ఉంటుంది. కానీ దీనిలో రెండు రకాల ఫైబర్ (ఇన్ సాల్యుబుల్, సాల్యుబుల్)లు ఉంటాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థకు మరింత ఎక్కువ మేలు అని నిపుణులు చెబుతున్నారు.





### కేలరీల పరంగా చూస్తే ఏది బెటర్?

ఒక సాధారణ యాపిల్ లో సుమారు 95 కేలరీల శక్తి ఉంటే జామ పండులో 68 కేలరీలు మాత్రమే ఉంటాయి. నిజానికి రెండింటి నుంచి వచ్చే కేలరీలు తక్కువే అయినా బరువు తగ్గాలనుకునేవారికి జామ పండ్లు బెటర్. యాపిల్ కన్నా జామ పండ్లలో ప్రోటీన్లు ఎక్కువ. ఒక యాపిల్ నుంచి ఒక గ్రాము ప్రోటీన్ అందితే జామ పండులో 2.6 గ్రాముల ప్రోటీన్ అందుతుంది. ఈ విషయంలో జామ పండు మంచిదని నిపుణులు చెబుతున్నారు.

### శరీరానికి మేలు చేసే అంశంలో..

జామ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ముఖ్యంగా శరీరంలో ఫ్రీ రాడికల్స్ ను నియంత్రించి, ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించే లైకోపీన్, క్వెర్సెటిన్ వంటివి అధికం. ఇవి శరీరంలో వ్యాధి నిరోధకతను పెంచుతాయి.

గుండె జబ్బులు, కేన్సర్లు రాకుండా దోహదం చేస్తాయి. యాపిల్స్ లో క్వెర్సెటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లతోపాటు కటెచిన్స్ గా పిలిచే ఫ్లేవనాయిడ్స్ అధికం. ఇవి కూడా గుండెను సంరక్షించడంతోపాటు ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయి. అయితే యాపిల్స్ పైన ఉండే తొక్కలోనే ఇవి ఎక్కువ. తొక్కతో తింటేనే లాభమని నిపుణులు చెబుతున్నారు.

### జడ్చర్ల ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో

# ఫుడ్ పాయిజన్..

**- 80 మంది విద్యార్థులకు అస్వస్థత**

**జడ్చర్ల** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి వద్ద ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్తో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైయారు. విషయం బయటికి రాకుండా డాక్టర్లను యూనివర్సిటీకి పిలిపించి వైద్యం అందించిన సిబ్బంది, విద్యార్థుల ఆరోగ్యం నయం అవ్వకపోవడంతో విషయం బయటకు పొక్కింది. కేవలం 27 మందికే అస్వస్థత అని నిర్వాహకులు తెలిపారు. . కానీ దాదాపు 80 మంది విద్యార్థులకు అస్వస్థత అని సమాచారం. బయట ఫుడ్ తినడం వల్ల జరిగిందని చెప్తున్న నిర్వాహకులు, లేదు హాస్టల్ ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థులు తేల్చి చెప్పారు.

## అలిగి ఇంటిని విడిచిపోయిన బాలికలు

**- సురక్షితంగా అప్పగింత**

**గన్నవరం** కాలేజీకి సరిగా వెళ్లడం లేదనే కోపంతో తల్లిదండ్రులు మందలించారని, మనస్థాపానికి గురై ఇంటి నుండి పారిపోయిన ఐదుగురు మైనర్ బాలికలను గుర్తించి, సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు గన్నవరం పోలీసులు.వివరాల్లోనికి వెళితే గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ అనే వ్యక్తి తన కుమార్తెను కాలేజీకి గైర్హాజరయిందని మందలించి, నాలుగు రోజులుగా కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచారు. గురువారం రాత్రి బాలిక తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి పడుకుంది. కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచుతున్నారని, తీవ్ర మనస్థాపానికి గురైన ఆ మైనర్ బాలిక, మిగిలిన నలుగురు స్నేహితురాళ్లతో కలిసి తెల్లవారుజామున ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోయింది. తెల్లవారుజామున 02:00 గంటల సమయంలో చూడగా తన కుమార్తె కనిపించకపోవడంతో, కంగారుపడిన తండ్రి సల్మాన్ ఖాన్ చుట్టుపక్కల బంధువులను, తన స్నేహితురాలను విచారించారు. తన కుమార్తెతో పాటు మరో నలుగురు స్నేహితురాళ్ళు కనబడడం లేదని వారి తల్లిదండ్రులు చెప్పడంతో, అందరూ కలిసి ఇంటి నుండి వెళ్లిపోయారని గ్రహించారు. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్-112 కాల్ చేసి తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు.ఆ కంప్లైంట్ ను గన్నవరం పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా, ఫిర్యాదు స్వీకరించిన గన్నవరం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు ఏ ఏ మార్గాల గుండా వెళ్ళిందీ తెలుసుకుని, వారు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ లో ఉన్నట్లుగా గుర్తించి, అక్కడి పోలీసుల సహకారంతో వారిని గుర్తించి, కౌన్సిలింగ్ చేసి గన్నవరం స్టేషన్కు చేర్చారు.

### ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- దర్శి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సేవకురాలుగా నిరంతరం కృషి - టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి ( ప్రశ్న న్యూస్ )** నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డు, సాయి నగర్ నందు సి.సి.రోడ్డు శంఖుస్థాపన చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.
ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ
ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కనీస అవసరాలు తీర్చే లక్ష్యంగా ఎనిమిది నెలల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళ్తుందని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టించి రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశారని, తిరిగి పాలనను గాడిలో పెట్టి ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్న రని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కొరకు పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించుకునేందుకు జరుగుతున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. సంక్షేమ పథకాలను సకాలంలో అందించే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళటం, ఎనిమిది నెలల కాలంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు. క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పేదలకు పింఛన్లను అందజేస్తున్నామని ,ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నా అని అన్నారు . కనీసం తట్టమట్టి కూడా పోయని వైసిపి నిర్లక్ష్యానికి రోడ్లు, నిలువుటద్దంగా నిలిచాయి అని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే గుంతలు లేని రోడ్లకు శ్రీకారం చుట్టాం, గ్రామాలలో రోడ్లన్నీ, డ్రైనేజీలను పూర్తి చేసుకునే కార్యక్రమానికి నాంది పలికాం. అని ఈ సందర్భంగా అన్నారు గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు పనులు ప్రారంభించామని . రోడ్లు, డ్రెయిన్ లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.. విద్యా వైద్యం అభివృద్ధికి మన ప్రభుత్వం చేస్తున్న కృషి ఇతర రాష్ట్రాలలో సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు మెగా డీఎస్సీ ని ప్రకటించడం నిరుద్యోగ యువతకు ఎంతో సంతోషకరం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లవలే మన కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ల్యాండ్ పూలింగ్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించి భూ వివాదాలు లేకుండా రెవిన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. రైతుల కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడుతున్న తపన మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా టమాటా రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధరగా కిలో ఎనిమిది రూపాయలకు టమాటాలను కొనుగోలు చేస్తున్నామన్నారు.



అందులో భాగంగా దర్శి నియోజకవర్గంలో కూడా టమాట పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దర్శి నియోజకవర్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా సేవకురాలుగా మీ డాక్టర్ లక్ష్మి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య , మున్సిపల్ కమిషనర్ వై మహేష్ మున్సిపల్ ఏఈ
కౌన్సిలర్లు మల్లేశ్వరి, రాంగిరి, వలి బాబు, టిడిపి నాయకులు వాసు, సురేష్, మహిళలు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సూళ్లూరుపేట నారాయణ స్కూల్

# బస్సు బోల్తా



**తిరుపతి** తడ మండలం బోడి లింగాలపాడు జాతీయ రహదారిపై విద్యార్థులను తీసుకువెళుతున్న సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో 30 మంది విద్యార్థులుండగా, పలువురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ప్రాణాపాయం లేకపోవడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు.

## శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఖమ్మం** నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లోని శ్రీ చైతన్య క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న దేగల యోగానందిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఉదయం స్టడీ అవర్ కు వచ్చి తిరిగి హాస్టల్ కి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలుది అల్లూరి సీతారామరాజు జిల్లా , ఎటపాక గ్రామం, తండ్రి సత్యరాజ్.

## కర్నూలులో బీజీఎస్ కేసు నమోదు

**కర్నూలు** కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో జీబీఎస్ కేసు వెలుగు చూసింది. కర్నూలు నగరంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన 44 ఏళ్ల ఒక మహిళ జ్వరం, కాళ్ల నొప్పులు, బలహీ నత లక్షణాలతో కర్నూలు జీజీహెచ్ లోచేరింది. ఆమెకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు బాధిత రోగిని ఏఎంసీలో ఉంచి, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్తో చికిత్స అందిస్తున్నారు వైద్యులు

### రైతులను ఆదుకోవడమే

# కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయం

**తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి (ప్రశ్న న్యూస్ ) మిర్చి రైతులు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి రైతులకు మేలు చేకూర్చేందుకు కృషి చేయడం అభినందనీయం. పండించిన పంటను రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించి కొనుగోలు చేసేందుకు వీలుగా సీలింగ్ ను 25 శాతం గా కొనుగోలు చేసే నిబంధనలను తొలగించి 75 శాతం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి అని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూరగాయల రైతులను ఆదుకునేందుకు మన ప్రభుత్వం ముందుకు వస్తుందని ఈ సందర్భంగా అన్నారు . ముఖ్యంగా కురిచేడు, తాళ్లూరు, దర్శి మండలాల్లో కూరగాయల సాగు తో రైతాంగం జీవనం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే నేడు కురిచేడు మండలం బోదనంపాడు గ్రామంలో టమోటా రైతుకు భరోసా ఇస్తున్నాం. పండించిన టమాటా పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేయడం రైతులకు ఎంతో ఆనందకరమైన విషయం. ప్రభుత్వం తరఫున దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం సాయంత్రం బోదనం పాడులో టమాట సాగు చేస్తున్న రైతులు టమోటా తోటలకు వెళ్లి ప్రభుత్వం తరఫున భరోసా అందజేశారు. టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు జిల్లా కలెక్టర్లతో, మార్కెట్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. రైతుబజార్ల ద్వారా టమాటా రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధర ద్వారా కిలోకు ఎనిమిది రూపాయలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే రైతులకు నష్టం జరిగితే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సాగుకు అయ్యే ఖర్చు లను కూడా భరించేందుకు ముందుకు వస్తున్నట్లు ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం టమోటా రైతులు ఆదుకునేందుకు అన్ని పట్టణాల్లో రైతు బజార్లలో టమోటా లను అమ్మేందుకు చర్యలు తీసుకోవడం, ఇంకా ఇతర రాష్ట్రాలలో ప్రధాన పట్టణాలకు కూడా టమోటా లను సరఫరా చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో భాగంగానే భోదనం పాడు గ్రామంలో కూడా టమాటా రైతులను పరామర్శించి వారికి ఎలాంటి డోకా లేదని, మీ పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా కల్పించారు. పండించిన కూరగాయలలో ముఖ్యంగా టమోటా లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ ప్రతినిధిగా హామీ ఇస్తున్నానని ఆమె వివరించారు.



కూరగాయల రైతు బజార్లో సరసమైన ధరలకు అమ్ముకునేందుకు మార్కెట్లో దళారీల బారిన పడకుండా ప్రతి రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో మన ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఆమె వివరించారు. పంట సాగులో రైతులకు ఇబ్బందులు కలిగినట్లయితే ప్రభుత్వపరంగా వారిని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాన్ని కూడా పూర్తిచేసి రైతులకు మేలు చేకూర్చడం జరుగుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అడ్డంకులు తొలగించి త్వరలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. కూరగాయలు కూడా నిల్వ చేసుకునే విధంగా కోల్డ్ స్టోరేజీలు అందుబాటులో తీసుకురావాలన్నదే తన లక్ష్యమని ఆమె వివరించారు. ప్రతి రైతును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అందుకే నేడు పాడి పరిశ్రమను నమ్ముకున్న రైతులకు కూడా న్యాయం జరిగేందుకు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి గుంటూరులో అవగాహన సదస్సును కూడా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఇలా అన్ని విధాల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతన్నను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె వివరించారు.
ఏపీలో టమాటో కూర గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ చర్యలు
అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం టమాటా కోనుగోళ్లు
ఇప్పటివరకు రైతుల నుంచి కిలో రూ.8 చొప్పున వెయ్యి క్వింటాళ్ల టమాటా కొనుగోలు
విజయవాడ, విశాఖ, రాజమండ్రి, గుంటూరు రైతుబజార్లలో టమాటా విక్రయాలు
నాఫెడ్, ఏసీసీఎఫ్ ద్వారా ఆపరేషనల్ ఖర్చులు భరించేలా ప్రభుత్వం కొనుగోలు
కిలో టమాటాపై రూ.10..రూ.15 గిట్టుబాటు ధర అందేలా ఏపీ వ్యవసాయశాఖ చర్యలు
తమిళనాడు, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో విక్రయించేలా కేంద్రంతో చర్చలు.
ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండలపార్టీ మాజీ అధ్యక్షులు నాగరాజు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, బోధనం పాడు గ్రామ టీడీపీ నాయకులు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

### యూరియా కొరత ..

# రైతులు ఆగ్రహం

**కరీంనగర్** యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ సొసైటీలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సమాచారంతో ... రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

కానీ సొసైటీకి 350 బస్తాలు మాత్రమే రావడంతో కొంతమంది రైతులకు బస్తాలు దొరకలేదు. దీనిపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుకుబడి ఉన్నవాళ్లకే యూరియా బస్తాలు అందజేశారని మండిపడ్డారు. తక్కువ బస్తాలే ఉన్నప్పుడు అందరికీ వచ్చేలా చూడాలి కదా అని ప్రశ్నించారు.

### భార్య హంతకుడిని

# అరెస్టు చేసిన పోలీసులు

**విజయనగరం** విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం చుక్క పేట గ్రామానికి చెందిన ఏకల గౌరి ని భర్త ఏకల సత్యనారాయణ హత్య చేసిన కేసులో హంతకుడు సత్యనారా యణ ను పెద మానాపురం పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి పెద మానాపురం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహిం చారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ హత్య చేసి పారిపోయిన హంతకుడు వివిధ ప్రాంతాల్లో పనులు చేసుకొని భార్య బతికి ఉందా లేదా, పిల్లలు ఎలా ఉన్నారో తెలుసుకునేందుకు వచ్చిన వ్యక్తి ని పట్టుకున్నట్లు తెలిపారు. భార్య మీద అను మానం తో హత్య చేసి నట్లు నిందితుడు తెలిపినట్లు డిఎస్పీ తెలిపారు. సకాలంలో హత్య చేసిన వ్యక్తి ని పట్టుకున్న సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం సిఐ జివివి రమణ, ఎస్సై జయంతి పాల్గొన్నారు.

## ఖచ్చితంగా ఐదేళ్లుంటాం

**కరీంనగర్** కరీంనగర్ లో మంత్రి శ్రీధర్బాబు హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పటిష్టంగా ఉంది...ఐదేళ్ళు ఢోకా లేదు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా, నాయకులు ఐక్యంగా ఉన్నారు. గ్రాఫ్ తగ్గిందని, లుకలుకలు ఉన్నాయని విపక్షాలు భ్రమలో ఉన్నాయి. బిఆర్ఎస్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపి కి సపోర్ట్ చేస్తుంది. కాంగ్రెస్ కు ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్.. మేము బిఆర్ఎస్ తో ఎలా నడుస్తాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు లోపాలు ఖచ్చితంగా ఎత్తిచూపుతాం. బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాకి ఏమి కాదు. గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నాం. హత్య రాజకీయాలని ఉపేక్షించం... భూపాలపల్లి జిల్లాలో హత్యపై ప్రభుత్వం కచ్చితంగా విచారణ జరుపుతుంది. దోషులను చట్టపరంగా శిక్షిస్తుందని అన్నారు.

## అద్దెకు తెచ్చిన కార్ల అమ్మకాలు

### పోలీసుల అదుపులో సూత్రధారి

**రంగారెడ్డి** జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే తలంపుతో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని వాటిని విక్రయిస్తున్న చీటర్స్ ముఠా ప్రధాన సూత్రదారిని అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు రిమాండుకు తరలించారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన విశ్వపణీంద్ర జీవనోపాదికై ఖాతరు వెళ్లిన అతను గాజులరామారం దేవేందర్ నగర్ లో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ సంస్థ ను ప్రారంభించారు.
అద్దె చెల్లింపులు హామీ ఇస్తూ కార్ యజమాని శశిధర్ తో వాహన లీజు ఒప్పందాలు చేసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి ఆపై అద్దెలు ఆపివేసాడు. దీంతో కార్ యజమాని అద్దె చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ చివరికి తన కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యాడు.. దీంతో భాదితుడు జగద్గిరిగుట్ట పోలీసులకు పిర్యాదు చేసాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వపణీంద్రను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగె లాగితే డొంక కదిలినట్లుగా గా అతను అనేక మందితో అద్దె ఒప్పందాలు చేసుకొని 32 కార్ల తో ఉడాయించి వాటిని విక్రయించినట్లు గా గుర్తించారు.

## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది.

దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అ?కుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.
భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గ చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



**నిర్మల్ (ప్రశ్న న్యూస్)** నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఉదయం 8 గంటల సమయంలో విద్యుత్ షాక్ రైతు మృతి చెందినాడు ఈ ఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు వివరాల ప్రకారము రా పని పెద్ద మైసయ్య మొక్కజొన్న తోటలో కాపల కోసం వెళ్ళినాడు ఈ క్రమంలో రాత్రిపూట వెలుతురు కోసం పెట్టిన బలుపు విద్యుత్ వైర్ తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినాడు కొడుకు మహేష్ తండ్రిని రక్షించే సమయంలో అతనికి విద్యుత్ వైర్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు మైసయ్య భార్య తన రోదనతో అధికారులు మాకు న్యాయం చేయాలని విన్నపించుకుంది ఈ ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు విచారణ చేపట్టారు

## కార్మికులకు పరిహారలు అందించిన
# నగర పాలక కమిషనర్



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగ ఔట్సోర్సింగ్ కార్మికులు బండి భవాని కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా చెక్ ను ఈ నెల 18న ప్రమాదంలో మరణించిన గొర్రెముచ్చు కొండమ్మ కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల చెక్కులను శుక్రవారం కమిషనర్ చాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ఇటీవల ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న బండి భవాని గత అక్టోబర్ లో అనారోగ్య కారణాలతో మరణించగా, నేడు వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2 లక్షల చెక్ ను అందించామని, అలాగే ఫిబ్రవరి 18 విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన గొర్రెముచ్చు కొండమ్మ కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయల మట్టి ఖర్చుల క్రింద పరిహారం అందించామని తెలిపారు. అలాగే సదరు కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగాధిపతులను, సూపరిండెంట్లను ఆదేశించామని తెలిపారు. కార్మికులు కూడా తమ సమస్యల పై అర్జీలు లేదా ఫిర్యాదులు తమకు అందిచవచ్చని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మార్చినాటికి నూరు శాతం అద్దెలు చెల్లించండి.
# కమిషనర్ పులి శ్రీనివాసలు



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** నగర పాలక సంస్థకు చెందినా షాపుల అద్దెలు మార్చి నాటికి నూరు శాతం చెల్లించాలని, బాకీలున్న షాపులను సీజ్ చేయడానికి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక లీలా మహల్ ఎదురుగా గల నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపుల లీజు దారులు 2024-25 ఏడాదికి సంబంధించిన అద్దె మొత్తాన్ని కమీషనర్ ఛాంబర్ లో కమీషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, లీలా మహల్ ఎదురు ఉన్న నగర పాలక సంస్థ 21 షాపుల లీజుదారులు పూర్తి అద్దె రూ. 10,99,245 చెల్లించారని, అలాగే మిగిలిన షాపింగ్ కాంప్లెక్స్ వాళ్లు కూడా అద్దెలు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సకాలంలో అద్దెలు చెల్లించని షాపులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే కాంప్లెక్స్ ల వారీగా షాపుల అద్దెలు, బకాయిల పై వివరాలు తీసుకున్నామని, మార్చి 1 నుండి సమగ్ర యాక్షన్ ప్లాన్ చేపడతామన్నారు. సదరు కార్యక్రమంలో ఆర్.ఓ షాదిక్ బాషా, ఆర్.ఐ కాశియ్యు, షాపుల లీజు దారులు పాల్గొన్నారు

## మహిళా సంక్షేమానికి పెద్దపిట వేస్తున్న ఎన్ డి ఎ ప్రభుత్వం : చంద్రప్ప



**శ్రీ కాళహస్తి (ప్రశ్న న్యూస్ )** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత డా. చంద్రప్ప పేర్కొన్నారు. బీజేపీలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసే వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, కుటుంబంలో ఎటువంటి రాజకీయ నేపథ్యం లేనప్పటికీ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖా గుప్తాను ఢిల్లీ ముఖ్యమంత్రిని చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం " మహిళా బిల్లును " పార్లమెంట్ లో అమోదించిందని ఆయన తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఢిల్లీ ప్రభుత్వం అమలు చేస్తుందని డా. చంద్రప్ప వివరించారు. 2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామజికంగా రాణిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

# టీఆర్9 టీవీ ని ప్రజల గొంతుకగా మార్చిన ధైర్యవంతుడు ఛానెల్ సీఎండీ తూర్పు రమేష్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజం కోసం నిలిచే ప్రతి వేదిక వెనుక, ఒక దృఢమైన నాయకత్వం ఉంటుంది. అలాంటి నాయకత్వం టీఆర్9 టీవీ కి తూర్పు రమేష్ రూపంలో దక్కింది. ఆయన ఒక సాధారణమైన జర్నలిస్టుగా మొదలై, తన అసమానమైన కృషితో టీఆర్9 టీవీ ని ప్రజల మనసుల్లో నిలిచేలా తీర్చిదిద్దారు.

### జర్నలిజం పట్ల అపారమైన నిబద్ధత

తూర్పు రమేష్ జర్నలిజాన్ని ఒక వృత్తిగా కాక, ఒక సమాజ సేవగా చూశారు. వార్తను కేవలం ఒక కథగా కాకుండా, ఒక మార్పుకు నాంది కలిగించే సాధనంగా భావించారు. ఆయన నాయకత్వంలో టీఆర్9 టీవీ అధికారానికి మోకాలడ్డే నిబద్ధతను ప్రదర్శించింది. అణగారిన గొంతులకు వేదికగా మారింది.

### వార్తలకు గుండె బలం - టీఆర్9 టీవీ మేనేజ్‌మెంట్

ఒక ఛానల్ విజయవంతం కావాలంటే, అది కేవలం పెద్ద కథనాలు ప్రసారం చేయడం వల్ల కాదు. దాన్ని ముందుకు నడిపించే నాయకత్వం అవసరం. తూర్పు రమేష్ అలాంటి నాయకుడే. ఉద్యోగుల కష్టాన్ని అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి రిపోర్టర్ వెనుక ఆయన అండగా ఉంటారు. టీఆర్9 టీవీ ఉద్యోగులకు అతను కేవలం ఓ బాస్ కాదు, ఒక కుటుంబ సభ్యుడు.

### అధికారాన్ని ఎదుర్కొనే ధైర్యం

టీఆర్9 టీవీ చాలా సందర్భాల్లో శక్తివంతమైన వర్గాలకు వ్యతిరేకంగా నిలబడింది. అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టింది. ఆ బాధ్యత తీసుకున్న ప్రతి కథనానికి వెనుక రమేష్ నిర్ణయం ఉంది. "నిజం చెప్పడమే మా ధ్యేయం" అనే మాట ఆయన బలంగా నమ్మిన నినాదం.

### సమాజ మార్పుకు టీఆర్9 టీవీ పయనం

ప్రతి కథనంతో ప్రజల మనసులను తాకేలా టీఆర్9 టీవీ ముందుకు సాగుతుంది. తూర్పు రమేష్ నాయకత్వంలో, ఈ ఛానల్ జననేతల గొంతుకగా మారింది. కేవలం వార్తలు చెప్పడం కాదు, సమాజం మారాలని, ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడాలని టీఆర్9 టీవీ మద్దతిస్తోంది. తూర్పు రమేష్ ఒక వ్యక్తి కాదు, ఒక స్ఫూర్తి. టీఆర్9 టీవీ కేవలం ఒక ఛానల్ కాదు, ప్రజల గొంతు. నిజం కోసం ఆయన చేసిన యత్నాలు, చూపించిన మార్గదర్శకత్వం జర్నలిజం ప్రపంచానికి ఒక




గుణపాఠంగా నిలుస్తుంది. నిజాన్ని నిర్భయంగా ప్రసారం చేసే ఈ ఛానల్ వెనుక ఉన్న మానవతా విలువలు, ధైర్యం – తూర్పు రమేష్ వారసత్వంగా నిలిచిపోతాయనడంలో ఎలాంటి సందేహం లేదు...

# కన్నప్ప ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి అల్లం(ప్రశ్న న్యూస్)** శ్రీ కాళహస్తీశ్వరా స్వామి వారికి మహాశివరాత్రి ఉత్సవాలు కు అంకురార్పణ తోలి పూజ భక్తుడైన కన్నప్ప కే. అని వరం ప్రసదించిన శ్రీ కాళహస్తీశ్వరుడు. భక్త కన్నప్ప గొప్ప శివ భక్తుడు.ఇతను పూర్వాశ్రామంలో తిన్నడు అనే బోయ వంశస్తుడు. అతడు ఒక బోయరాజు కొడుకు. చరిత్ర ప్రకారం శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో జీవనం సాగించేవాడు. ఒకనాడు అలా అడవిదారి గుండా వేలుతుండగా అతనికి అడవిలో ఒక చోట శివలింగం కనిపించింది. అప్పటినుంచీ తిన్నడు దానిని భక్తి శ్రద్ధలతో పూజిస్తూ తాను వేటాడి తెచ్చిన మాంసాన్నే నైవేద్యంగా పెడుతుండేవాడు.దక్షిణ కైలాసం లో భక్త కన్నప్ప ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణలు నడుమ ధ్వజారోహణం కన్నుల పండువగా సాగింది. ముక్కంటి బ్రహ్మోత్సవాలు వేదోక్తంగా ప్రారంభమయ్యాయి. భక్త జన బాంధవుడు శ్రీకాళహస్తీశ్వరునీ మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తాగ్రేశ్వరుడు కన్నప్ప సమక్షంలో కైలాసనాధుని, కన్నప్ప ధ్వజారోహణంతో వేదో యుక్తం గా ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరమేశ్వరుని వరప్రసాదం అనుగుణంగా భక్తాగ్రేసరుడు భక్త



కన్నప్పకు తొలిపూజ తో బ్రహ్మోత్సవాలు కు శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి ఆలయంలోని అలంకార మండపంలో భక్త కన్నప్ప ఉత్సవమూర్తికి విశేష దివ్య అలంకారాలు చేశారు. పులి చర్మ దారుడు అయిన భక్త కన్నప్ప ఉత్సవమూర్తిని మేళతాళాలతో భక్తుల శివ నామస్మరణల నడుమ కైలాస పర్వతంపై. వెలసిన కైలాసనాధుని ఆలయానికి



తీసుకువెళ్లారు. శివాలయం వద్ద ఉత్సవమూర్తిని కొలువు తీర్చి, ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నందీశ్వరుని ధ్వజ పతాకంతో కూడిన ధవళ వస్త్రం తో కూడిన ధ్వజ దారాన్ని భక్తులు శివనామస్మరణ లు చేస్తుండగా, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ ఓంకార నాదాలు, డమకారాలు, శంఖారావం నడుమ ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం కు అభిషేక పూజలు చేసి, దీప దూప నైవేద్యాలు నివేదించి, పూర్ణ హారతులు వేదోక్తంగా సమర్పించారు. వందలాది మంది భక్తులు ధ్వజావరోహణం తిలకించి ఆధ్యాత్మిక ఆనందం తో పరవశించారు. ఈ కార్యక్రమాలు లో ఈవో బాపిరెడ్డి బిజెపి కోల ఆనంద్ కుమార్ టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు లోకేష్ రెడ్డి, హరి యాదవ్, నాగభూషణం, పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న దొంగిలించబడిన సెల్ ఫోన్లు యజమానులకు అందించిన ఎస్ పి

గుంటూరు (ప్రశ్న న్యూస్ ) ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సుమారు 46.60 లక్షల విలువైన 234 దొంగిలింపబడిన పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసిన గుంటూరు పోలీసులు. 21.02.2025 జిల్లా పోలీస్ కార్యాలయలో కాన్ఫరెన్స్ హాలులో బాధితులకు అందజేసిన జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి వి రమణ మూర్తి, ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞాన సమూపార్జన కొరకు మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారు. పోలీసు వారు పోయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోలీస్ వారు వాటిని వెతికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తున్నారు .బాధితులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఎడల వెంటనే పోలీస్ హెల్ప్లైన్ నంబర్ 8688831574 లేదా సి ఈ ఐ ర్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజుల్లో సెల్ ఫోన్లను ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ లేదా అధిక నగదు/ఉద్యోగం/వ్యాపారం వంటి వాటిని ఆశచూపుతూ , ప్రజల ఖాతాల నుండి నగదు కొట్టేస్తూ వారిని మోసం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.కావున ఆ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ కు భయపడకుండా ఆ ఫోన్ కాల్స్ ను వెంటనే బ్లాక్ చేసి మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని లేదా జాతీయ సైబర్ భద్రత టోల్ ఫ్రీ నెంబర్ 1930 అనే నెంబర్కు గాని ఈ సమాచారాన్ని ఇచ్చి క్షేమంగా ఉండాలని అవగాహన కల్పించినారు.



ప్రజలు ఎవరైనా తమ ఇంటి నుండి వేరే ఊర్లకు ప్రయాణం చేసేటప్పుడు తమ గృహ రక్షణ కొరకు పోలీస్ శాఖ తరపున ఉచితంగా అందించే ఎల్ హెచ్ ఎమ్మె ఎస్ సర్వీసులను ఉపయోగించుకొని సీసీ కెమెరాలను అమర్చుకుని, నిశ్చింతగా ఉండాలని అదనపు ఎస్పీ(అడ్మిన్) సూచించారు. ద్విచక్ర వాహనాలను ఇంటి వద్ద గానీ/ఏదైనా ప్రదేశంలో గానీ పార్క్ చేసేటప్పుడు వాటికి వీల్ లాక్ ను మరియు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ను అమర్చుకోవాలని కూడా సూచించారు.దీని వలన ఎవరైనా వాహనం దొంగిలిస్తే వెంటనే మనం పసిగట్టవచ్చు అని తెలిపారు. సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిషార్ భాష , హెడ్ కానిస్టేబుల్ కిషోర్ , కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ ఇమాం సాహెబ్, గౌస్ భాష,మానస , సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ , కానిస్టేబుల్ కరీముల్లా లను అదనపు ఎస్పీ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు పి సి ఆర్ సీఐ నరేష్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి( ప్రశ్న న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని,తనపై నమ్మకంతో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల శ్రీధర్ బాబు ,నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, మంత్రి నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా అన్నారు
శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు



# ఓటీటీలోకి వచ్చేసిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్..



ప్రముఖ తెలుగు ఓటీటీ ఈటీవీ విన్‌లోకి సరికొత్త యూత్‌ఫుల్ వెబ్ సిరీస్ వచ్చేసింది. ట్రయాంగిల్ లవ్ స్టోరీ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సమ్మేళనం సిరీస్ ఇవాల్టి ( ఈనెల 20వ తేదీ) నుంచి అందుబాటులోకి వచ్చేసింది. ప్రియా వడ్లమాని, గానాదిత్య, విఘ్నయ్ అభిషేక్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ తరుణ్ మహాదేవ్ ఈ వెబ్ సిరీస్‌ను తెరకెక్కించారు.ప్రేమ, స్నేహం, బ్రేకప్ వంటి అంశాలు అందరి జీవితంలోనూ ఉంటాయి. దాన్నే కాన్సెప్ట్‌గా చేసుకుని డైరెక్టర్ తరుణ్ మహాదేవ్ దర్శకత్వంలో సునయనీ, సాకేత్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. కాలేజీ రోజుల్లో ఓ యువకుడు తన స్నేహితులతో కలిసి ఎంతో ఆనందంగా గడుపుతాడు. స్వచ్ఛమైన ప్రేమను పొందుతాడు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల స్నేహితులు అందరికీ ఆ యువకుడు దూరమవుతాడు. ఆ తర్వాత తన కాలేజీ డేస్‌లోని మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ ఒక పుస్తకం రాస్తాడు. దాని పేరే సమ్మేళనం. మరి ఆ పుసక్తం దూరమైన స్నేహితులను ఎలా ఒక్కటి చేసింది? అనే కాన్సెప్ట్‌తో ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. ఫుల్ యూత్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్ తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది.

# ఆ భాషల్లో పాడటం కష్టం



గాయనిగా శ్రేయాఘోషల్ కెరీర్ నిజంగా విభిన్నం. బాలీవుడ్ విఖ్యాత గాయనీమణులు లతా మంగేష్కర్, అనురాధా పడ్వాల్, ఆశా భోంస్లే ఇతర భాషల్లో పాటలు పాడినా.. అరుదుగా మాత్రమే పాడేవారు. కానీ శ్రేయాఘోషల్ అలా కాదు. కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి దేశంలోని అన్ని భాషల్నీ చుట్టేస్తూ జాతీయ గాయనిగా హవా సాగిస్తున్నారు. ప్రస్తుతమైతే శ్రేయా ఘోషల్‌ని ఓ భాషకు కట్టేయలేం. అన్ని భాషలూ ఆమెవే. రీసెంట్‌గా 'తండేల్'లో ఆమె పాడిన 'హైలెస్సో.. హైలస్సా..' పాట తెలుగు రాష్ట్రాల్లో మోగిపోతున్నది. త్వరలో ఆమె తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్‌లలో మ్యూజికల్ లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనుంది.

ఈ సందర్భంగా చెన్నైలో ఆమె విలేకరులతో ముచ్చటించింది. సంగీతమంటే తనకెంతో ఇష్టమని, భాషలకు అతీతమైన అభిమానం తన పాటలకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా శ్రేయాఘోషల్ అన్నారు. మిగతా భాషలతో పోలిస్తే తమిళ, మలయాళ భాషల్లో పాటలు పాడటం కాస్త కష్టంగా ఉంటుందని, అందుకే ఆ భాషల్లో పాడటానికి కాస్త సమయం ఎక్కువ తీసుకుంటానని శ్రేయా తెలిపారు. ఈ ప్రెస్‌మీట్ అనంతరం 'మున్బే వా ఎన్ అన్బే వా..' అంటూ

## ఓటీటీలోకి రాబోతున్న కంగన రనౌత్ 'ఎమర్జెన్సీ'

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ బీజేపీ ఎంపీ కంగన రనౌత్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన వివాదాస్పద మూవీ ఎమర్జెన్సీ దివంగత భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ కాలాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమా రాగా.. కంగనా ఈ సినిమాలో ఇందిరా గాంధీ పాత్రను పోషించడమే కాకుండా దర్శకత్వం కూడా వహించింది. మనీకర్ణిక ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 17, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. దాదాపు రూ.60 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 20 కోట్లు కూడా కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. సినిమా చూసిన ప్రేక్షకులు కూడా అధికార పార్టీ ప్రాపగాండా మూవీ అంటూ ట్రోల్ చేయడంతో డిజాస్టార్‌గా నిలిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం మార్చి 17 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రంలో కంగనా రనౌత్ (ఇందిరా గాంధీ)తో పాటు అనుపమ్ ఖేర్ (జయప్రకాశ్ నారాయణ్), శ్రేయస్ తల్పాడే (అటల్ బిహారీ వాజ్‌పేయి), మహిమా చౌదరి (పుపుల్ జయకర్), మిలింద్ సోమన్ (సామ్ మనేక్‌షా), విశాక్ నాయర్ (సంజయ్ గాంధీ), మరియు దివంగత సతీష్ కౌశిక్ (జగ్జీవన్ రామ్) వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటించారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భారతదేశంలో 1975 నుండి 1977 వరకు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ కాలాన్ని ఆధారంగా చేసుకుని తీయబడింది. ఈ సినిమాలో ఇందిరా గాంధీ తన రాజకీయ జీవితంలోని ముఖ్య సంఘటనలు, ఆమె తీసుకున్న నిర్ణయాలు, మరియు ఆ నిర్ణయాల వల్ల దేశంపై ఏర్పడిన ప్రభావాలను సినిమాలో చూపించారు.

## ఇకపై మంచి సినిమాలు

# మాత్రమే చేస్తా..


### – తెలుగు సినిమా ప్రేక్షకులకు విశ్వక్‌సేన్ క్షమాపణలు



ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణాన్ని మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ నా అభిమానులకు, నాపై ఆశీర్వాదంగా నిలిచినవారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే, కానీ ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నాను. ఇక పై, నా ప్రతి సినిమా క్లాస్ లేదా మాస్ అయినా సరే, అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే, నన్ను విమర్శించే హక్కు పూర్తిగా మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరు. నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇక పై కేవలం సినిమా మాత్రమే కాదు, నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నాను. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్‌అందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే, నా కథానాయకులు దర్శకులు, రచయితలు నా వెన్నెముకగా నిలిచి, నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు. త్వరలోనే మరొక బలమైన కథతో ముందుకు వస్తాను. నా మంచి, చెడు కాలాల్లో నన్ను నమ్మి నిలబెట్టుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ మద్దతు నాకు ఎంతో ప్రాముఖ్యం ఇట్లు మీ విశ్వక్ సేన్ అంటూ రాసుకోచ్చాడు.

## 'హరిహర వీరమల్లు' నుంచి

# కొల్లగొట్టినాదిరో ప్రోమో రిలీజ్





నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మాట వినాలి అనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి కొల్లగొట్టినాదిరో అనే రెండో సింగిల్ ప్రోమోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. కోర కోర మీసాలతో కోదమ కోదమ అడుగులతో.. జర జర వచ్చినాడు చిచ్చర పిడుగంటివాడు అంటూ విడుదల చేసిన ప్రోమో గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది.

ముఖ్యంగా పవన్ కళ్యాణ్ సినిమాలో చాలా రోజుల తర్వాత ఒక సూపర్ హిట్ సాంగ్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ పాటలో నిధి ఆగర్వాల్‌తో పాటు అనసుయ కూడా తళుక్కున మెరిసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఓటీటీలోకి వచ్చేసిన 'డాకు మహారాజ్'..

# స్ట్రీమింగ్ ఎక్కడంటే.?

అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్' ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహించగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలుగా నటించారు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విద్యావేత్త, ఓ పెద్ద స్కూల్‌కి అధినేత అయిన కృష్ణమూర్తి(సచిన్ ఖేద్కర్)కి ఓ కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు(రవి కిషన్) లీజుకు తీసుకుంటాడు. అయితే.. అక్కడ తోటను పండించకుండా వన్యప్రాణులను చంపి వాటి శరీరాలతో వ్యాపారం చేస్తుంటాడు. ఈ విషయం తెలిసిన కృష్ణమూర్తి పోలీసులను ఆశ్రయిస్తాడు. త్రిమూర్తులుపై కేసు పెడతాడు. దాంతో కృష్ణమూర్తిపై పగబట్టిన త్రిమూర్తులు.. కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెడతాడు. కృష్ణమూర్తి ఇంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి(మకరంద్ దేశ్‌పాండే) ఆ విషయాన్ని పసిగట్టి వెంటనే.. చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ 'డాకు మహారాజ్'(బాలకృష్ణ)కు కబురు పంపుతాడు. నానాజీ పేరుతో డాకు మహారాజ్ ఆ ఇంట్లో డ్రైవర్‌గా చేరతాడు. అసలు ఈ 'డాకు మహారాజ్' ఎవరు? వైష్ణవి పాపకు డాకు మహారాజ్‌కు ఉన్న సంబంధం ఏంటి? ఈ కథతో బల్వంత్ ఠాకూర్(బాబీ డియోల్), నందిని(శ్రద్ధా శ్రీనాథ్)కి సంబంధ ఏంటి? అసలు ఆ ఇంట్లోకి నానాజీగా డాకు మహారాజ్ రావాల్సిన అవసరం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.




# శివంగి పోరాటం

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రల్లో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'శివంగి'. ఫస్ట్‌కాపీ మూవీస్ పతాకంపై నరేష్ బాబు పి నిర్మించారు. మార్చి 7న విడుదలకానుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు.ఇందులో ఆనంది స్టన్నింగ్ లుక్స్‌తో కనిపిస్తున్నది. మహిళా ప్రధాన ఇతివృత్తంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, తనకు జరిగిన అన్యాయంపై ఓ మహిళ పోరాటం ఏమిటన్నది ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.హెచ్.కాషిఫ్, ఎబినేజర్ పాల్, దర్శకత్వం: దేవరాజ్ భరణి ధరన్.



## 23 నాడు గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష




**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఈ నెల 23 ఆదివారం నిర్వహించబడుతుందని మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి గురుకుల ఐదో తరగతికి ప్రవేశ పరీక్ష, 6, 7, 8, 9 తరగతులకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్, ఆధార్ కార్డ్, బ్లూ, లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 లోపు చేరుకోవాలని ఆయన సూచించారు

## ప్రాణాలైనా ఇస్తాం.
## సెల్ టవర్ పనులు నిలివెయ్యాలి.

**నర్స్ ఖేడ్ వద్ద స్థానికుల ఆందోళన**

**ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ప్రాణాలు అయ్యన్న ఇస్తామని సెల్ టవర్ ఆపివేస్తామని నర్సిఖేడ్ వసూలు తేల్చి చెప్పారు. ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చరు. పనులు నిలిపివేయాలని ఆదేశించిన ఎంపీ రఘునందన్ రావు.ప్రాణాలైనా ఇస్తాం.. సెల్ టవర్ వేయనివ్వమని స్థానికులు మండిపడ్డారు.. ఏయిర్ టెల్ సంస్థ నిర్వాహకులు మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ కాలనీ లో ఇళ్లమధ్య ఏర్పాటుచేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిష్మించుకూర్చున్నారు. ఈ సందర్బంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండేల నర్సింలు మాట్లాడుతూ సెల్ టవర్ విషయమై గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అధికారులను కలిసి మా కాలనిలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు.టవర్ వేస్తె దాని ద్వారా వచ్చే రెడీయేషన్ తో కాలనీ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయన్నారు.కంపెనీ నిర్వాహకులు పోలీసులను పెట్టి మరీ సెల్ టవర్ ఏర్పాటు చేయించడం తగదన్నారు. టవర్ ఏర్పాటు విషయమై స్థానికంగా ఉన్న ఎంపీ రఘునందన్ రావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపీ ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.సెల్ టవర్ పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానికులు చింతల రమేష్, వనం యేసయ్య, కండేలా రాములు, గంగాధర్, గోపయ్య, పాపయ్య, పోచయ్య, నాగరాజు, నవీన్, దాసు, సూరి, యేసు లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యం అమృత విఖ్యాతం
## సాహిత్యం లోకం లో తెలుగు భాషా .

**అమృతం కన్న మిన్నదిగా విఖ్యాతమైందని కొండేల మారుతి .**



**మంథని ( ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని మంథని విద్యార్థి యువత సమధ్వర్యములో సాహిత్య సౌధీష్ఠం వేదిక గా గ్రంధాలయ ఏర్పాటు చేస్తున్నారు... ఈ క్రమంలో శుక్రవారం నాడిక్కడ సుదూర ప్రాంతాల నుండి సాహితీ శ్రేష్ఠులు పంపిన విరచిత పుస్తకాలను మంథని కాకతీయ టెక్నో స్కూల్ తెలుగు ఉపాధ్యాయినీల బృందం సభలో పరిచయం చేసారు.. తెలుగు భాషా గొప్ప దనం గూర్చి కవియిత్రి లావణ్య ప్రదీప్ రెడ్డి మేడగోని రాజమౌళి గౌడ్ లు ప్రసంగించారుమంథని సీనియర్ సిటీజన్స్ ఫోరం జనరల్ సెక్రటరీ గట్టు నాగన్న సభాధ్యక్షతన కొన సాగిన మాతృ భాషా తెలుగు సాహిత్య పుస్తకాలు అందజేయాలని తాటీ బుచ్చయ్య గౌడ్ కోరారు తెలుగు భాషా విస్తృత బావుటకుశ్రవణ్ రెడ్డి, శైలజ, రజిత, శరణ్య లు తమ ప్రసంగాలలో సంఘీభావం ప్రకటించారు

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నగరంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రత పరిశీలన మొదటి రోజు భక్త కన్నప్ప ద్వాజారోహన సందర్భంగా నాలుగు మాడ వీధులను ఎస్పీ పరిశీలించారు.భక్తుల రక్షణ: పోలీసు బందోబస్తును మరింత పటిష్టం చేస్తూ, భక్తుల రద్దీ ప్రాంతాల్లో అదనపు భద్రతా ఏర్పాట్లు.ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు: ఫిబ్రవరి 26, 27 తేదీల్లో దేవుడి కళ్యాణానికి ప్రత్యేక భద్రత ఏర్పాటుచేస్తామని ఎస్పీ తెలిపారు.ఆవశ్యకతకు అనుగుణంగా చర్యలు: అవసరమైతే భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేస్తామని వెల్లడించారు.శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు పోలీసులు అన్ని రకాలుగా సహాయపడతారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు.

## మధు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు...

**-చదువు రాని వాడికి ఏమి తెలుస్తుంది చదువు విలువ...**

**-దుద్దిల్ల కుటుంబం చరిత్ర తెలియదా...**

**- జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసి చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ**




**మంథని (ప్రశ్న న్యూస్)** కమాన్ పూర్ మాజీ జడ్పీటిసి పుట్ట మధు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం అన్నారు. శుక్రవారం ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షులు దొడ్డబాలాజీ తో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ శ్రీపాదరావు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కరెంటు లేని గ్రామాలకు కరెంటు ఏర్పాటు చేశారని, అదే విధంగా గ్రామాల లో ముందుగా ప్రైమరి స్కూల్ లు సాంక్షన్ చేయించి వాటిని ఆ తరువాత హైస్కూల్స్ గా అప్ గ్రేడింగ్ చేసిన ఘనత శ్రీపాద రావు గారిది అని అప్పుడు నువ్వు కూడా ఎన్ఎస్ యూ ఐ కార్యకర్త గా ఉన్న విషయం గుర్తు చేసుకో అన్నారు. అంతేకాకుండా ఆ రోజుల్లో భూములు లేని వారికీ భూములు పంపిణీ తో పాటు చదువుకున్న చాలా మందికి ఉమ్మడి జిల్లాలో ఉద్యోగాలు సైతం పెట్టించిన ఘనత శ్రీపాద రావు గారిదన్నారు. ఆ తరువాత శ్రీధర్ బాబు గారు సైతం తండ్రి బాటలో నడుస్తూ ఆయన మెదటి సారి ఎమ్మెల్యే అయినా తరువాత అప్పుడు టిడిపి ప్రభుత్వం ఉందని ఆ తరువాత రెండవ సారి ఎమ్మెల్యే అయినా తరువాత పేద వారికీ విడతల వారీగా భూ పంపిణి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ప్రతి పెదవారికి చదువును అందుబాటులో ఉంచాలానే ఉద్దేశ్యం తో ఉమ్మడి రాష్టంలో ఎక్కడ లేని విద్యా సంస్థ లు ఇక్కడ నెలకొల్పారని అన్నారు. అదే ఉద్దేశ్యం తో ఆనాడు శ్రీధర్ బాబు గారు ఇక్కడ %జీచీఖ% ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చదువు కొని వారికీ చదువు విలువ ఏమి తెలుస్తుంది అని ఆనాడు %జీచీఖ% ప్రిన్సిపాల్ మీద ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసింది నువ్వు కాదా అని అన్నారు. నువ్వు ఎమ్మెల్యే అయ్యాక వందలాది మందిని %జీచీఖ% నుండి తీసివేస్తే వారు రోడ్డున పడ్డారని అన్నారు. అదే విధంగా మంథని, ముత్తారం, కమాన్ పూర్, మంథని మండలాల కు శ్రీపాద ఎల్లంపల్లి నుండి రెండు టీఎంసీల నీటిని తీసువచ్చిన ఘనత శ్రీధర్ బాబుదే అన్నారు. మొన్నటికి మొన్న సాగు నీరు మాకు వద్దు అనే వరకు ఇచ్చిన ఘనత మాది అన్నారు. ఒకప్పుడు సస్య శ్యామలంగా ఉన్న ఈ ప్రాంతం ను నువ్వు ఎమ్మెల్యే జడ్పి చైర్మన్ అయ్యాక నడి రోడ్డు పై మర్డర్ లు చేయించి ఈ ప్రాంతం ను బ్రష్టు పట్టించవని అన్నారు. ఇక్కడకు పారిశ్రమిక వేత్తలు రావాలంటే భయం తో వణుకుతున్నారని అన్నారు. అయినా శ్రీధర్ బాబు గారు ఈ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రాంతం లో పరిశ్రమలు నెలకొల్పి ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఊపాది కల్పించాలని చూస్తున్నారని అన్నారు. దుద్దిల్ల కుటుంబం ముందు నుండే ఉన్నతనైనా కుటుంబం అని ఆనాడే వందల ఎకరాలు ఉన్న కుటుంబం సేవ చేసి ఇప్పుడు 20నుండి 30 ఎకరాలకు వచ్చింది అని అన్నారు. ఇదే కుటుంబం నిన్ను ఎంపిటిసి, ఎంపీపి, జడ్పిటిసి చేసింది నిజం కాదా అన్నారు. నీరు పెద కుటుంబం కు చెందిన నువ్వు ఒక్కసారి ఎమ్మెల్యే అయినా నీకు వందల ఎకరాలు, ఇంద్ర భవనం, ఫామ్ హౌస్ లు ఎక్కడివి అన్నారు. ఇప్పటికైనా దుద్దిల్ల కుటుంబం మీద అసత్యపు ఆరోపణలు మానుకో అస్సలు ఆ మాటలు అనడానికి ముందుగా ని మనస్సే ఒప్పుకోదని అన్నారు. మరొక్క సారి తప్పుగా మాట్లాడితే సహించేది లేదని అగ్రహా%శీ% వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెన సంపత్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య నాయకులు మోహన్ రెడ్డి, లక్కం ప్రభాకర్,తటిపాముల శంకర్,రాజు,కుమార్, తిరుపతి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే కాప్రా ప్రెస్ క్లబ్ లక్ష్యం:పటేల్ నరసింహా

**- ప్రతి సభ్యునికి 5 లక్షల వ్యక్తిగత భీమా**

**- ఐదు లక్షల రూపాయల కార్పస్ఫాండ్ కు ఏర్పాట్లు**

**- ప్రతి నెల జర్నలిస్టుల సాధక బాధకాలపై సమావేశం**

**- అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ, కిరణ్ కుమార్**



**కాప్రా( ప్రశ్న న్యూస్)** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్(489/2020)కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ,కిరణ్ కుమార్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత,స్వార్థ ప్రయోజనాలకి వినియోగించుకుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు. ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకు రావాలని నిర్ణయించారు. అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు.కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాలపై చర్చించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్షులు పటేల్ నరసింహ యాదవ్ (నవతెలంగాణ),ఉపాధ్యక్షులు జి.రోజారాణి,వెంకటాపురం రవి, దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్ రావు (విజన్ ఆంధ్ర), సహాయ కార్యదర్శిలు డి.శ్రీనివాసరావు, జి.కె.ఆంజనేయులు, కోశాధికారి యాటరాజు,కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ, వి.రామచంద్ర మూర్తి, ఎన్.నరేష్ నాయి, సలహాదారులుగా బెలీదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, గుమ్మడి హరిప్రసాద్, ముత్యం ముఖేష్ గౌడ్, జి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు. త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు అతిధులుగా ఎంపీ,ఎమ్మెల్యే,పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ

## రాష్టములో డబుల్ ఇంజన్ సర్కారు రావాల్సిందే.
## భవిష్యత్తుకు దిశా నిర్దేశం ఎమ్మెల్సీ ఎన్నికలు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వాక్యాలు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ములో బీఆర్ ఎస్ కాంగ్రెసు పాలనపై ప్రజలు విసిగిపోయిరాని కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు తెలంగాణ భవిష్యత్తుకు ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు దిశా నిర్దేశం చేస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు కరీంనగర్ మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ పట్టబద్రుడు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో భాగంగా శుక్రవారం ఆయన మెదక్లోని మాయ గార్డెన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో మేధావి వర్గం తీర్పు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు రాష్టంలో కేసీఆర్ కుటుంబం అంతా దోచుకొని డ్యూటీ చేసిందన్నారు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 6 గ్యారంటీ ల పేరుతో 120 సబ్జా రెడ్డిలు అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది అన్నారు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని ఆరోపించారు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటికీ చేయలేదన్నారు యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చేతులెత్తేసారని ఆరోపించారు ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి స్పష్టత లేదని అన్నారు 14 నెలలైనా జాబ్ క్యాలెండర్ ఉద్యోగుల భర్తీ పట్టించుకోవడంలేదని అన్నారు తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాలా తీసిందని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఎ. పై నోరు మెడపడం లేదని రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

రాష్ట్ర ములో ముఖ్యమంత్రి మారారు తప్ప ప్రజల బతుకులు మారలేదన్నీ ఎద్దేవా చేసారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప పనులు మాత్రం చేయడం లేదన్నారు.కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పురానిందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారన్నారు తెలంగాణలో మంచి సుపరిపాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కారు కావాల్సిందేనన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మురళి గౌడ్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మహిళా మూర్ఛ నాయకురాలు బెండవీణ నాయకులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ స్టోర్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలకు
## సకాలంలో మందులు సరఫరా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి , మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు , డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని పీహెచ్ల లో 100% ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.పీహెచ్ల లో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పైన కూల్చారు కింద వదిలేశారు

- కూల్చిన వారం రోజులలో నే తిరిగి నిర్మాణం
- స్టిల్ట్ లో దుకాణాలు కూల్చకుండా వెళ్లడం వెనక లంచాలే కారణమా.?
- సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ బాల శ్రీనివాస్ సైగల్లోనే కూల్చివేతలు
- అక్రమ నిర్మాణాల లంచాలపై అంత ప్రేమ నా
- ప్రభుత్వమిచ్చే జీతాలపై విశ్వాసం ఎందుకు చూపడం లేదు





తార్నాక (ప్రశ్న న్యూస్) గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారులలో తీవ్రంగా ధన దాహం పెరిగింది. న్యాయబద్ధంగా విధులు నిర్వహించడం మానేసి లంచాల దాహంతోనే విధులునిర్వహిస్తున్నారు ప్రభుత్వ అధికారులు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. అధికారులకు లంచాలు ఇస్తే చాలు అత్యంత నీచంగా విధులను నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లాలాపేట రహదారిపై మజీద్ ముందు గత వారం తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది ప్రభుత్వం ఇస్తున్న జీతాల మీద లేని విశ్వాసం అక్రమ నిర్మాణదారులు ఇచ్చే లంచాలపై ఎక్కువ ఉందని స్థానికులు అనుగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం స్లాబు కూల్చివేసి స్టిల్ట్ లో నిర్మిస్తున్న దుకాణాలను కూల్చకపోవడం వెనక టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ కు, ఏసీపి కి భారీ స్థాయిలో లంచాలు అందాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకోసమే అధికారులు పైన స్లాబ్ ని కూల్చివేసి కింద దుకాణాలు కూల్చకుండా వెళ్లిపోవడం చూస్తుంటే అధికారుల బాధ్యతారాహిత్యం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులకు అక్రమ నిర్మాణదారునికి అంతర్గత ఒప్పందం ఉండడం వల్ల తిరిగి కూల్చివేతను మరమ్మత్తులు చేశారని స్థానికులు మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు లంచాలే పరమావధిగా విధులు నిర్వహిస్తున్నారని ఈ సంఘటన నిరూపిస్తుంది. పక్కనే నిర్మిస్తున్న భవనం సైతం పూర్తి అక్రమ నిర్మాణం దానికి స్టే తీసుకొచ్చి నిర్మాణ పనులు చేస్తుంటే ఇప్పటివరకు స్టే వెకెట్ చేయించకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్లక్ష్యం చేయడం వెనుక ముడుపులు అందాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్న కిందిస్థాయి అధికారులు కమిషనర్ ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తున్నారు.

అసలు ఉన్నత అధికారులు అంటే కిందిస్థాయి అధికారులకు సిబ్బందికి ఏ మాత్రం లెక్క లేదంటే ఇక సాధారణ పౌరుల ఫిర్యాదులపై అసలు స్పందిస్తారా అంటే అసలు లేదనే సమాధానం వస్తుంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. అధికారులకు, సిబ్బందికి లంచాల రూపంలో కోట్ల అక్రమ ఆదాయాన్ని సంపాదించి పెడుతున్నాయి.

# జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

## - కాంగ్రెస్ నుంచి 8, ఎంఐఎం నుంచి 7




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ మార్పుల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎన్నికలకు దూరంగా ఉండగా, నామినేషన్‌లు దాఖలు చేసిన ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆ తర్వాత ఉపసంహరించుకున్నారు. దీంతో 15 మంది సభ్యుల స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివరాలు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. నామినేషన్ల దాఖలు చేసేందుకు సోమవారం చివరి రోజు కాగా మొత్తంగా 17 నామినేషన్లు దాఖలు అయ్యాయి. స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు పోలింగ్ ఫిబ్రవరి 25న జరగాల్సి ఉంది. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వివిధ కారణాల వల్ల నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం పార్టీల వారీగా బలబలాలు చూస్తే ఎంఐఎం 41, బీజేపీ 41, బీఆర్ఎస్ 40, కాంగ్రెస్ 24 (బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వారితో కలిపి) కార్పొరేటర్లు ఉన్నారు. అయితే సంఖ్యా బలం కారణంగా స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నాయకత్వం సూచనలను అనుసరించి నామినేషన్లు దాఖలు చేసిన ఆ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా 15 నామినేషన్లు మాత్రమే ఉండటంతో పోలింగ్ అవసరం లేకుండా పోయింది. దీంతో 15 మంది ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఇందులో ఎంఐఎం నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు ఉన్నారు. జీహెచ్ఎంసీ స్టాడింగ్ కౌన్సిల్‌కు ఎన్నికైన వారిలో కాంగ్రెస్ నుంచి మహాలక్ష్మి రామన్ గౌడ్, బూరుగడ్డ పుష్ప, సీఎన్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, బానోత్ సుజాత, బొంతు శ్రీదేవి, బాబా ఫసియుద్దీన్ ఎంఐఎం నుంచి అబ్దుల్ వహాబ్, అయేషా హుమేరా, గౌస్ ఉద్దీన్ మొహద్, పర్వీన్ సుల్తానా, బాతా జబీన్, మొహమ్మద్ సలీమ్, సమీనా బేగం, సయ్యద్ మిన్హాజుద్దీన్ ఉన్నారు. ఇక, జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, అభివృద్ధి ప్రాజెక్ట్‌లకు సంబంధించి నిర్ణయాల విషయంలో మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించనున్నారు.

# అమ్మాయితో అడ్డంగా దొరికిపోయిన జీహెచ్ఎంసీ అధికారి

## - చితక్కొట్టిన భార్య, బంధువులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓ అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తిని అతని భార్య రెడ్ హ్యాండెడ్‌గా పట్టకుంది. ఇంటికి రాకుండా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న తన భర్తను పట్టుకుని చితకబాదింది. తన కంటే 20 ఏళ్లు చిన్న వయస్సు అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్న ఆ వ్యక్తి జీహెచ్ఎంసీ అధికారి కావడం గమనార్హం. హైదరాబాద్ నగరంలోని వారాసిగూడలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. జీహెచ్ఎంసీ అడ్మిన్‌లో జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న జానకీరామ్ తన కంటే 20 ఏళ్లు చిన్నదైన యువతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమెతో కలిసి నగరంలోని వారాసిగూడలో మకాం పెట్టాడు. భర్త రోజుల తరబడి ఇంటికి రాకపోవడంతో అతని భార్య కళ్యాణికి అనుమానం వచ్చింది. ఈ క్రమంలో తన భర్త జానకీరామ్ ఎక్కడికి వెళుతున్నాడని కళ్యాణి నిఘా పెట్టింది. దీంతో వారాసిరీడలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఓ యువతితో మకాం వేసినట్లు గుర్తించింది. దీంతో పక్కా ప్లాన్ ప్రకారం భర్తను ఫాలో చేసిన కళ్యాణి ఆ అపార్ట్‌మెంట్‌లోని గదలో వారిద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఈ క్రమంలో జానకీరామ్ తోపాటు అతనితో ఉన్న యువతిని కూడా చితకబాదారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ జానకీరామ్ తనకంటే 20 ఏళ్ల చిన్న వయస్సున్న అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని తెలిపారు. ఆయన ఎక్కడ పనిచేసినా అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటాడని ఆరోపించారు. ఈ ఘటనపై సమాచారం అందడంతో అక్కడికి చేరకున్న పోలీసులు జానకీరామ్ తోపాటు ఆ అమ్మాయిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకానికి కేసీఆర్ కి ఆహ్వానం

## - యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా పూజారుల ఆహ్వానం



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** నాటి కేసీఆర్ ప్రభుత్వ పునర్నిర్మాణం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం స్వర్ణ విమాన గోపురానికి ఈ నెల 23న మహా కుంభాభిషేకం కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, యాదగిరిగుట్ట పునర్నిర్మాణ కర్త, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ని ఆలయ పూజారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం మార్చి 1 నుంచి 11 వరకు జరిగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కేసీఆర్ ని కోరారు. ఎ

ఈ మేరకు యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ కార్యనిర్వహణ అధికారులతో కూడిన బృందం శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రాలతో కేసీఆర్ కు ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, డీఈఓ భాస్కర్, ముఖ్య అర్చకులు నరసింహమూర్తి, కిరణ్ కుమారాచార్యులు, పీఆర్ఓ రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 154 మంది భారతీయులకు పాకిస్థాన్ వీసాలు జారీ..

- శ్రీ కటాస్ రాజ్ ఆలయాల సందర్శన కోసం భారతీయులకు పాక్ వీసాలు
- ఈ నెల 24 నుంచి వచ్చే నెల 2 వరకు వారు పర్యటిస్తారని పాక్ హైకమిషన్ వెల్లడి
- ఇరు దేశాల పరస్పర గౌరవం, మత సామరస్యం కోసంద ఇలా వీసాలు జారీ చేస్తూనే ఉంటామని వ్యాఖ్య



**పాకిస్థాన్ (ప్రశ్న న్యూస్):** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న శ్రీ కటాస్ రాజ్ ఆలయాలను సందర్శించేందుకు వస్తున్న 154 మంది భారతీయులకు వీసాలు జారీ చేశామని న్యూఢిల్లీలోని ఆ దేశ హైకమిషన్ శుక్రవారం తెలిపింది.

ఈ నెల 24 నుంచి వచ్చే నెల 2 వరకు వారు పర్యటిస్తారని వెల్లడించింది. "ఇరు దేశాల పరస్పర గౌరవం, మత సామరస్యం కోసం ఇలా వీసాలు జారీ చేస్తూనే ఉంటాం" అని హైకమిషన్ పేర్కొంది. ఈ సందర్భంగా యాత్రికులకు ఆధ్యాత్మికంగా ప్రతిఫలదాయకమైన, సంతృప్తికరమైన ప్రయాణం జరగాలని భారతదేశంలో పాకిస్థాన్ వ్యవహారాల అధికారి సాద్ అహ్మద్ వారాయిచ్ ఆకాంక్షించారు. కాగా, 1974 నాటి పాక్-భారత్ మతపరమైన పుణ్యక్షేత్రాల సందర్శన ప్రోటోకాల్ ప్రకారం ప్రతీ ఏటా వేలాదిమంది భారతీయ యాత్రికులు వివిధ మతపరమైన ఉత్సవాలకు హాజరు కావడానికి పాకిస్థాన్‌కు వెళ్తుంటారు.

# ఢిల్లీ నూతన సీఎం కార్యాలయంలో ఇప్పటికీ కేజ్రీవాల్ ముద్ర!

- ఢిల్లీ సీఎం కార్యాలయంలో భగత్ సింగ్, అంబేద్కర్ ఫొటోలు
- ఆ ఇద్దరి నుంచి తానెంతో ప్రేరణ పొందానని అప్పట్లో కేజ్రీ ప్రకటన
- కొత్త సీఎం కార్యాలయంలో కూడా అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు



**ఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి మారారు. కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. బాధ్యతలూ చేపట్టారు. యమున నదికి హారతినిచ్చి, మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి... కొన్ని ముఖ్యమైన నిర్ణయాలూ తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రుల వ్యక్తిగత సిబ్బంది సేవలను తొలగించారు. గత ప్రభుత్వం ఇతర చోట్ల నియమించిన సిబ్బందిని గతంలో తాము పనిచేసిన చోట్ల రిపోర్టు చేయాలని ఆదేశాలు వెళ్లాయి. పరిపాలనలో తనదైన మార్కు చూపేందుకు రేఖా గుప్తా కార్యాచరణ మొదలుపెట్టినా, సీఎం కార్యాలయంలో ఇంకా కేజ్రీవాల్ ముద్రను ఆమె కొనసాగిస్తుండటం విశేషం. సచివాలయంలోని సీఎం కార్యాలయంలో గోడకు కేజ్రీవాల్ హయాంలో ఉంచిన బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలు ఇంకా ఉన్నాయి. 2022 నుంచి ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ ఆఫీసులలో అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలు ఉంటున్నాయి. బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ నుంచి తానెంతో ప్రేరణ పొందానని... ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ ఆఫీసులలో ఈ మహానేతల ఫొటోలే ఉంటాయని అప్పట్లో ఓ సందర్భంగా కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇప్పటికీ కార్యాలయంలో కొత్త సీఎం రేఖా గుప్తా కుర్చీ వెనుక అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు కనిపిస్తున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588